టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన ఆడే గజేందర్

నవతెలంగాణ-బోథ్

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన మహేష్‌కుమార్‌గౌడ్‌ను కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ సోమవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. బొకెను అందించి సన్మానించారు. ఈ సందర్భంగా గజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తలకు సముచిత స్థానం ఉంటుందనడానికి టీపీసీసీ అధ్యక్షులుగా నియమితులైన మహేష్ కుమార్‌గౌడ్ నిదర్శనమన్నారు. కాంగ్రెస్ బడుగు బలహీన వర్గాల పార్టీ అని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గ మెజార్టీ స్థానాలు గెలవాలని నూతన టీపీసీసీ అధ్యక్షులు సూచించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి పాల్గొన్నారు.



నవతెలంగాణ

ఆదిలాబాద్

1

బుధవారం | సెప్టెంబర్ 11, 2024 | www.navatelangana.com

సీఆర్టీ కౌన్సెలింగ్ రద్దు చేయాలి

నవతెలంగాణ-మంచిర్యాల

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 9న జిల్లా కేంద్రంలో నిర్వహించిన సిఆర్‌టి(ఎస్‌ఎ)ల కౌన్సెలింగ్‌ను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి మడావి గంగారాంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుండారాపు చక్రపాణి, గుర్రాల రాజావేణు మాట్లాడుతూ ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తెలిపిన నిబంధనలు పాటించకుండా విరుద్ధంగా నిర్వహించిన కౌన్సెలింగ్‌ను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. కౌన్సెలింగ్‌ను రద్దు చేసే వరకు పోరాటం చేస్తామన్నారు.



నిందితుడికి కఠిన శిక్ష పడే వరకూ పోరాడతాం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదివాసీ మహిళపై లైంగికదాడి, హత్యాయత్నం చేసిన నిందితుడు షేక్ ముగ్దూను కఠినంగా శిక్షించే వరకూ పోరాడతామని విటిడిఎ చైర్మన్ ఆత్రం పరశురాం అన్నారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. జైనూర్ ప్రాంతంలో ఏజెన్సీ చట్టాల కనుగుణంగా 1950 తర్వాత వలస వచ్చిన ముస్లింలను ప్రభుత్వం వెంటనే తరలించాలన్నారు. జైనూర్ ఘటనలో ఆదివాసులపై ఎదురుదాడి చేసిన ముస్లిములపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి యాక్ట్, హత్యాయాత్నం కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కుమ్ర రాజు పటేల్, మెస్రం పరమేశ్వర్, సిడాం లక్ష్మణ్, కుమ్ర జంగుబాపు, దుర్వ రాంచందర్, ఆత్రం వెంకటేష్, అశోక్, సిడాం సాయికుమార్ పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్య పనులు నిరంతరంగా కొనసాగాలి



నవతెలంగాణ-జైపూర్

గ్రామ పంచాయతీల పరిధిలో పారిశుధ్య పనులు నిరంతరాయంగా కొనసాగాలని భీమారం ఇన్‌చార్జి ఎంపీడీఓ గుర్రం సత్యనారాయణగౌడ్ ఆదేశించారు. భీమారం మండల కేంద్రంతో పాటు ఆరెపల్లి, అంకుషాపూర్‌లలో మంగళవారం ఆయన పర్యటించారు. పారిశుధ్య పనులు పరిశీలించారు. ఆరెపల్లి గ్రామంలో అమ్మ ఆదర్శ పాఠశాల ఆవరణలో గల మట్టి కుప్పలను తొలగించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి అంకుషాపూర్‌లో పారిశుధ్య పనుల తీరు మారాలని సూచించారు. భీమారం మండల కేంద్రంలో ప్రధాన రోడ్లలో కొనసాగుతున్న పారిశుధ్య పనులు పర్యవేక్షించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో పాఠ్యాంశాలను చదివించారు. పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరు కావాలని విద్యార్థులకు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో నిల్వల రికార్డులు పరిశీలించారు. చిన్నారులకు పౌష్టికాహారం అందజేయాలని సూచించారు.

కాంగ్రెస్ నాయకుల పండ్ల పంపిణీ



నవతెలంగాణ-తలమడుగు

మాజీ జడ్పిటిసి గోక గణేష్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని మంగళవారం ఖోడద్ గ్రామ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబుఖాన్, నారాయణరెడ్డి, మల్లయ్య యాదవ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్‌లో ఆల్ఫోర్స్ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-మంచిర్యాల

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన కరాటే పోటీలలో పట్టణంలోని ఆల్ఫోర్స్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి జోనల్ లెవల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. 14 సంవత్సరాల బాలుర విభాగంలో కె.సుప్రతిక్ వర్మ(8వ), టి.రుగ్వేద్(6వ), జె.హర్షవర్ధన్(6వ), 17 సంవత్సరాల విభాగంలో విష్ణువర్ధన్(9వ), షేక్ వసీం(9వ) జిల్లా స్థాయి నుండి జోనల్ పోటీలకు అర్హత సాధించినట్లు వెల్లడించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

ఆటపాటలతో విద్యాభ్యాసం చేయాలి



తాండూర్ : పిల్లలకు ఆటపాటలపై ఆసక్తిని కల్పిస్తూ విద్యాబోధన చేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత అన్నారు. ఆమె మంగళవారం పోషణ మాసంలో భాగంగా రాజీవ్‌నగర్ అంగన్వాడి సెంటర్‌లో కార్యక్రమం నిర్వహించారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అందిస్తున్న వస్తువులను ఉపయోగించుకొని పిల్లల్లో నైపుణ్యత, పరిశీలన శక్తిని పెంపొందించాలని సూచించారు. కథల పుస్తకాలలోని బొమ్మల గురించి మాట్లాడటం, పిల్లలకు ఆకర్షణీయమైన బొమ్మలు చూపిస్తూ మాట్లాడించడం వల్ల మాట్లాడే నైపుణ్యత పెరుగుతుందని తెలిపారు. పిల్లలకు పరిసరాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సుజాత, మహిళలు పాల్గొన్నారు.

ఐలమ్మ పోరాటం అనిర్వచనీయం

- ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా
- పలుచోట్ల ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బలహీన వర్గాలు, రైతుల కోసం వీరనారి ఐలమ్మ చేసిన పోరాటం అనిర్వచనీయమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం అధికారికంగా నిర్వహించారు. రిమ్స్ ఎదుట గల ఐలమ్మ విగ్రహానికి కలెక్టర్, అధికారులు, రజక సంఘం నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐలమ్మ పోరాటలు, జీవిత చరిత్రను తెలియజేశారు. ఈ సందర్భంగా బీసీ సంఘం, రజక సంఘం నాయకులు పలు సమస్యలను కలెక్టర్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెత్తందారి వ్యవవస్థ, మహిళలపై లైంగిక దాడులు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి ఐలమ్మ అని కొనియాడారు. రైతులు, బలహీన వర్గాల కోసం ఐలమ్మ చేసిన పోరాట పటిమను ప్రతి ఒక్కరూ స్మరించాలన్నారు. వీరనారులు, వీరులను గుర్తించుకునేలా ప్రభుత్వాలు వారి జయంతి, వర్ధంతులను అధికారంగా నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వం కూడా రైతుల పక్షాన ఉండి వారి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. రిమ్స్ ఎదుట విగ్రహం పక్కన దుకాణాలుండడంతో ఇబ్బందులవుతున్నాయని వాటిని తొలగించాలని రజక సంఘం నాయకులు విన్నవించారని, వాటిపై త్వరలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలదేవి, ఉట్నూర్ సబ్ కలెక్టర్ వికాస్ మర్మాట్, బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజలింగు, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, బీసీ సంఘం అధ్యక్షుడు చిక్కాల దత్తు, రజక సంఘం పట్టణ అధ్యక్షుడు సంతోష్, కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొరంచు శ్రీకాంత్‌రెడ్డి, సామాజికవేత్త మౌనిష్‌రెడ్డి పాల్గొన్నారు.

లక్షెట్టిపేట : భూమి కోసం, భుక్తి కోసం, పీడిత జన విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ స్ఫూర్తితో బీసీ సమాజం 52 శాతం రిజర్వేషన్ కోసం పోరాడాలని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు పేర్కొన్నారు. మంగళవారం అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్‌లో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నైజాం సర్కార్ అండతో రెచ్చిపోయిన భూస్వాముల, దొరల పెత్తనాన్ని, దౌర్జన్యాలను, అరాచకాలను ఆమె ఎదిరించిందన్నారు. కుల, మతాలకతీతంగా మట్టి మనుషులుగా పోరాడి విజయం సాధించిన ధీర వనిత ఐలమ్మ అని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి మతం రంగు పూస్తున్న నైజాం వారసులైన నేటి మతోన్మాదులకు బుద్ధి చెప్పాలన్నారు. చాకలి ఐలమ్మ పోరాట వారసత్వాన్ని మతవాదుల నుంచి కాపాడుకుందామన్నారు. భవిష్యత్ తరానికి చరిత్ర తెలిసేలా పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు దొంత నర్సయ్య, గౌరవ సలహాదారు గరిసే రవీందర్, ఉపాధ్యక్షుడు, కల్లేపల్లి విక్రమ్, మంచాల కుమార్, ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేష్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

తాండూర్ : ఐబిలో మంగళవారం ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. రజక సంఘ నాయకులు, వివిధ పార్టీల నాయకులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం డివిజన్ అధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దాగం రాజారాం మాట్లాడుతూ ఐలమ్మ అణిచివేతకు వ్యతిరేకంగా ఎదురు తిరిగిన వీర అని పేర్కొన్నారు. సామాన్యులకు జరిగే అన్యాయాలను, పెత్తనాన్ని, దోపిడీని ప్రతిఘటించిందని తెలిపారు. భూస్వాములు ఆమెపై తప్పుడు కేసులు బనాయించినా దొరలకు సవాల్ చేసి కోర్టులో కేసు గెలిచి చరిత్ర సృష్టించిందన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి సాంబయ్య, మండల అధ్యక్షులు వేమలకుర్తి భరత్, మల్లేష్, యువజన సంఘం నాయకులు తాండూరి నరేష్, వెంకటేష్, చంద్రగిరి విగ్నేష్, రాజు, ఓరగంటి సాగర్, అరవింద్, సిరికొండ రాకేష్, వంశీ, ముడిపల్లి రమేష్ పాల్గొన్నారు.

బోథ్ : మండల కేంద్రంలో మంగళవారం వీరనారి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. రజక సంఘం సభ్యులు ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఐలమ్మ పాత్ర మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు చిల్కూరి భోజన్న, ఉపాధ్యక్షులు రమేష్, కోశాధికారి లోస్రం నరేష్, సంఘ నాయకులు కందుల గంగారాం, మంచికుంట లచ్చన్న, మంచికుంట సంతోష్, నరేష్, శ్రావణ్, సతీష్, మహేందర్, చిన్నయ్య, బండి నారాయణ, రమేష్ పాల్గొన్నారు.



లక్షెట్టిపేట :



బోథ్ :

విధి నిర్వహణలో గని కార్మికుడు మృతి

నవతెలంగాణ-జైపూర్

శ్రీరాంపూర్ ఏరియాలోని ఇందారం-1ఏ గని జనరల్ మజ్దూర్ ఎలవేణి శ్రీనివాస్(35) మంగళవారం మొదటి షిప్టు విధుల్లో మృతి చెందాడు. గని మేనేజర్ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం..ఉదయం షిఫ్టు డ్యూటీలో చేరిన కార్మికుడు తోటి కార్మికులతో కలిసి గని భూగర్భంలో ఇటుకలు అన్‌లోడ్ చేస్తూ అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యం అందిస్తున్న క్రమంలో మృతి చెందాడు.

ప్రాణవాయువు అందకనే మృతి : భార్య ఎలవేణి అనిత

ఎలాంటి అనారోగ్య సమస్యలు లేని తన భర్త శ్రీనివాస్ గని భూగర్భంలో ప్రాణవాయువు అందకనే మృతి చెందాడని భార్య ఎలవేణి అనిత ఆరోపించారు. ఈ మేరకు జైపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గని భూగర్భంలో 4లెవల్ 35 డీప్ రిటర్న్ గాలి వద్ద విధులు నిర్వరిస్తుండగా అక్కడ సరైన ప్రాణవాయువు అందకపోవడంతో ఊపిరాడక అస్వస్థతకు గురై మృతి చెందాడని పేర్కొన్నారు. ఆసుపత్రిలో చేర్పించి వైద్యం అందిస్తుండగా మృతి చెందినట్లు అధికారులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. తన భర్త మృతికి కారకులైన సింగరేణి అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

యాజమాన్యం బాధ్యత వహించాలి : హెచ్ఎంఎస్

ఇందారం-1ఏ గని జనరల్ మజ్దూర్ శ్రీనివాస్ మృతికి యాజమాన్యం బాధ్యత వహించాలని హెచ్ఎంఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కొంత కాలంగా గనిలో 53,34,38 డీప్‌లలో గాలి సరఫరా లేదంటూ కార్మికులు మొరపెట్టుకున్నా అధికారులు గాలి మెరుగుపర్చడంలో విఫలమయ్యారని పేర్కొన్నారు. తాజాగా సోమవారం కార్మికులు అధికారులను కలిసి గాలి సరఫరా మెరుగుపర్చాలని కోరినా అధికారులు నిర్లక్ష్యం చేశారని తెలిపారు. అధికారులు కప్పిపుచ్చుకోవడానికి శ్రీనివాస్‌కు ఫిట్స్ వచ్చి గుండెపోటుకు గురయ్యాడని పేర్కొంటున్నారని హెచ్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ తిప్పారపు సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి అనిల్‌రెడ్డి పేర్కొన్నారు.



గని ఎదుట కార్మిక సంఘాల ఆందోళన



క్షేత్రస్థాయిలో సంక్షేమ కార్యక్రమాలను పర్యవేక్షించాలి

నవతెలంగాణ-నస్పూర్

జిల్లాలో చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం నుండి గూగుల్ మీట్ ద్వారా డీపీఓ వెంకటేశ్వర్‌రావు, సీఈఓ గణపతి, జిల్లాలోని 16 మండలాల తహసీల్దార్లు, 7 మున్సిపాలిటీల కమిషనర్లు, ఎంపీడీఓలు, ఎంపీఈఓలతో పారిశుధ్యం, డెంగ్యూ నివారణ, తాగునీటి సరఫరా ఇతర అంశాలపై సమీక్షించారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం కొరకు ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల అమలుపై అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, ప్రభుత్వ సూచనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలలోని ప్రాంతాలలో సంబంధిత శాఖల అధికారులు ప్రతి రోజు పర్యటించాలని తెలిపారు. ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే కార్యక్రమంలో మురుగు కాలువలు, అంతర్గత రహదారులు, నివాస ప్రాంతాలలో నిలిచిన వరద నీటి తొలగింపు, తాగునీటి ట్యాంకులలో నీటిని మార్చడం, వ్యాధుల నియంత్రణ కొరకు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. అక్టోబర్ 31 వరకు ఈ కార్యక్రమం నిర్వహించాలని, పారిశుధ్య నిర్వహణలో తక్షణ అవసరం ఉన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. అధికారులు తమ పరిధిలో అమలు చేస్తున్న కార్యక్రమాలపై పూర్తి వివరాలతో నివేదిక అందించాలని తెలిపారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.హరీష్, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రారెడ్డి, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులతో గూగుల్ మీట్ ద్వారా జ్వర సంబంధిత కేసులు, మందులు, రక్త పరీక్షలు, వైద్య శిబిరాలు, పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.



వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మంచిర్యాల పట్టణంలోని ఎన్‌టిఆర్ నగర్‌లో మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్‌తో కలిసి వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించారు. స్థానికులతో మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొన్ని రోజులుగా నిరంతరంగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అధికార యంత్రాంగం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ రక్షణ చర్యలు చేపడుతుందని, పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రజలు భయాందోళన చెందవద్దని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో ప్రజల సహాయార్థం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలు అత్యవసర సేవల కొరకు సంప్రదించవచ్చని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని గోదావరి నది తీర ప్రాంతాన్ని సందర్శించి నీటి ప్రవాహ పరిస్థితిని పరిశీలించారు.

భవిష్యత్ రాజకీయాలు యువతదే

- ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

యువత, మేధావులు బీజేపీలో అధిక సంఖ్యలో సభ్యులుగా చేరి ఆరోగ్యకరమైన దేశ నిర్మాణంలో భాగస్వామ్య అవడం అవసరం ఎంతైనా ఉందని, భవిష్యత్తు రాజకీయాలు యువతదే అని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందంతో కలిసి నమోదు ప్రక్రియ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన సభ్యత నమోదు కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యులు కావాలన్నారు. రానున్న ఏ ఎన్నికలైనా సరే బిజెపి గెలుపు లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆదినాథ్, మయూరి చంద్ర, పార్లమెంట్ కో కన్వీనర్, పట్టణ అధ్యక్షులు లాలామున్న, జిల్లా ప్రధాన కార్యదర్శి, లింగారెడ్డి, ఇన్‌చార్జి పాయల్ శరత్, దినేష్ మటోలియా పాల్గొన్నారు.

ప్రయివేటు భూములు కాదు..ప్రభుత్వ భూములను గుర్తించండి



నవతెలంగాణ-జైపూర్

చెరువు శిఖం గుర్తించడంలో తప్పు లేదు కాని ప్రయివేట్ భూముల్లో చొరబడటం సరికాదని భీమారం పంచాయతీ సుంకరిపల్లి వాసులు డిమాండ్ చేస్తున్నారు. రెవెన్యూ అధికారులతో కలిసి ఇరిగేషన్ అధికారులు చేపట్టిన సర్వే తీరుపై మంగళవారం స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. భీమారం మండల కేంద్రంలో జాతీయ రహదారి నెం.63ను ఆనుకుని ఉన్న ఊర చెరువు భూమి ఆక్రమణకు గురవుతోందని కలెక్టరేట్‌లో స్థానికులు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఇరిగేషన్ అధికారుల ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు చెరువు శిఖం హద్దులను అన్వేషిస్తున్నారు. రెండు రోజులుగా కొనసాగుతున్న సర్వే క్రమంలో చెరువు శిఖం పరిసర ప్రయివేట్ భూములకు సంబంధించిన హద్దుల రాళ్ల ఆధారంగా శిఖం హద్దులు ఏర్పాటుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. గతంలో ఉన్న చెరువు శిఖం చాలా వరకు ఆక్రమణకు గురైందని స్థానికులు ఆరోపిస్తున్నారు. శిఖం భూమిని గుర్తించి ఆక్రమిత భూమిని బయటకు తీయాలని కలెక్టర్ కార్యాలయంలో అందజేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

శిఖం భూమి సర్వే కొనసాగుతోంది : ఇరిగేష్ డీఈ శారద

జిల్లా అధికారుల ఆదేశాలతో రెవెన్యూ అధికారులతో కలిసి చెరువు శిఖం సర్వే కొనసాగుతోంది. హద్దులు నిర్ధారించడానికి ఒకట్రెండు రోజులు పడుతుందని ఇరిగేషన్ డీఈ శారద తెలిపారు. రెవెన్యూ సర్వేయర్లతో కలిసి మంగళవారం భీమారం ఊర చెరువు శిఖం హద్దులు గుర్తిస్తున్నట్లు ఆమె తెలిపారు. దీనికి ముందు సర్వే కోసం వచ్చినప్పుడు స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. కలెక్టర్ ఆదేశాలతో స్థానికులకు ముందస్తు సమాచారం ఇచ్చి రెండు రోజులుగా సర్వే చేస్తున్నామని పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఆందోళనలకు సిద్ధం కావాలి



నవతెలంగాణ-నస్పూర్

దేశ వ్యాప్తంగా బొగ్గు గని కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు సింగరేణి కార్మికులు సిద్ధంగా ఉండాలని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య అన్నారు. మంగళవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే7 గనిపై ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన గేట్ మీటింగ్‌లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణితో కలిసి మాట్లాడారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి వచ్చిన వాస్తవ లాభాలపై 40 శాతం వాటా జాప్యం లేకుండా కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికునికి 250 గజాల భూమి, రూ.50 లక్షల వడ్డీ లేని రుణం, సొంతింటి పథకం అమలు చేయాలన్నారు. కోల్ ఇండియాలోని అన్ని అనుబంధ కంపెనీలలో, సింగరేణిలో యూనియన్ సభ్యత్వ ధృవీకరణ నమోదు పద్ధతి చెక్ ఆఫ్ సిస్టమ్, పారిశ్రామిక సత్సంబంధాల వ్యవస్థను కొనసాగించాలన్నారు. బొగ్గు గని కార్మికుల 11వ వేతన ఒప్పందం ఆమోదించిన ఒప్పందాలను జాప్యం లేకుండా అమలు చేయాలన్నారు. కోల్ ఇండియాలోని అన్ని కంపెనీలలో, సింగరేణిలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను నిర్మించాలని, వైద్యాధికారులను, పారామెడికల్ సిబ్బందిని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శి రాగం రాజేందర్, బోయిన మల్లేష్, కట్కూరు సతీష్, ఏరియా నాయకులు గోళ్ల మహేందర్, పిట్ సెక్రటరీ మోతే ఓదెలు, అసిస్టెంట్ పిట్ కుంట రాజు, మిట్ట నాగరాజ్, బిఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోడగుంటి శ్రీధర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ప్రభుత్వ గజిటెడ్ పాఠశాలలో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. క్లినికల్ సైకాలజిస్ట్ శ్రీకాంత్ ఒత్తిడిని జయించే మార్గాలు, తోటి విద్యార్థుల ఒత్తిడి, ఆత్మవిశ్వాసం, ప్రణాళికాబద్ధమైన పరీక్షల సన్నద్ధత, ఆత్మహత్యల నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలాదేవి, ఉపాధ్యాయులు, సోషల్ వర్కర్ చిరంజీవి, విద్యార్థులు పాల్గొన్నారు.

మండల ఆన్‌లైన్ వర్క్ కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-పెంబి



మండల ఆన్‌లైన్ వర్క్ కార్యవర్గాన్ని మంగళవారం పెంబి మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆన్‌లైన్ వర్క్ మండల అధ్యక్షులుగా అబ్దుల్ మతీన్, ఉపాధ్యక్షులు పరమేష్, ప్రధాన కార్యదర్శిగా బింగి రవి, కోశాధికారిగా సాయి కిరణ్, సభ్యులుగా పాకాల ప్రవీణ్, ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులు కలిసి అధ్యక్షుడిని, కార్యవర్గ సభ్యులను శాలువాతో సన్మానం చేశారు.

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన

నవతెలంగాణ-తలమడుగు



మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని మంగళవారం తహసీల్దార్ రాజమోహన్, ఎంపీడీఓ శేఖర్ పరిశీలించారు. చిన్నారుల రిజిస్టర్ పట్టిక, వారికి అందిస్తున్న ఆహారం, గర్భిణులను, బాలింతలను, అంగన్‌వాడీ టీచర్ మంజులను అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్ పిల్లల ఎత్తు బరువును పరిశీలించారు. అంగన్‌వాడీ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. వారి వెంట అంగన్‌వాడీ టీచర్ మంజుల, ఆయా వెంకటమ్మ పిల్లల తల్లిదండ్రులు ఉన్నారు.

ఫైనాన్స్ కమిటీలో ఎమ్మెల్యేకు చోటు

నవతెలంగాణ-ముధోల్

తెలంగాణ శాసనసభాపతి పలు కీలక కమిటీలను నియమించగా, ప్రజాపద్దుల కమిటీ మెంబర్‌గా ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్‌కు చోటు దక్కింది. ఫైనాన్స్ కమిటీ చైర్మన్‌గా అరికెపూడి గాంధీని నియమించగా, ఆ కమిటీలో బీజేపీ నుంచి ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్‌ను సభ్యుడుగా నియమించింది. ఫైనాన్స్ కమిటిలో ప్రభుత్వ నిధులు, ఇతర అంశాలపై, చర్చించి నిర్ణయం తీసుకుంటారు. ముఖ్య కమిటీలో ఎమ్మెల్యేకు చోటు దక్కడం పట్ల ఆయన అభిమానులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి

- డీఈఓ ప్రణీత

నవతెలంగాణ-తాంసి

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని డీఈఓ ప్రణీత ఎంఈఓకు సూచించారు. మంగళవారం భీంపూర్ మండల కేంద్రంలోని ఎంపీ యూపీఎస్ పాఠశాలతో పాటు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన రిజిస్టర్లను పరిశీలించి, నేషనల్ అచివ్‌మెంట్ సర్వేకు సంబంధించిన ప్రాక్టికల్ పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనానికి సంబంధించిన మెనూ ప్రకారంగా విద్యార్థులకు ప్రతిరోజు భోజనాన్ని పెట్టాలని, పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి 100శాతం పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని పాఠశాలలను ఎంఈఓ పర్యవేక్షణ చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీకాంత్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్యాంసుందర్, సీనియర్ అసిస్టెంట్ రాజేశ్వర్ ఉన్నారు.

లైంగికదాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ-బోథ్

లైంగికదాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఆదివాసీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పాట్నాపూర్, సొనాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదివాసీ నాయకులు మాట్లాడారు. జైనూర్‌లో ఆదివాసీ మహిళపై లైంగికదాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని అన్నారు. అంతవరకు తమ పోరాటం ఆగదని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ చేపట్టి నిందితుడిని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతం చట్టాలకు అనుగుణంగా 1950 తర్వాత వలస వచ్చిన ముస్లింలను జైనూర్ ప్రాంతం నుంచి ప్రభుత్వం వెంటనే తరలించాలన్నారు. భూబదలయింపు యజమాన్య హక్కు, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, ఓటర్ ఐడీ కార్డు వెంటనే రద్దు చేసి, వాణిజ్య వ్యాపార హక్కులు పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మైనారిటీ ముస్లింలకు వత్తాసు పలుకుతున్న అధికారులను వెంటనే బదిలీ చేయాలన్నారు. ఆదివాసీ మహిళను పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఖర్చులతో కార్పొరేట్ వైద్యాన్ని అందించి, కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని అన్నారు. సమావేశంలో ఆదివాసీ పెద్దలు పాట్నాపూర్ రాయి సెంటర్ సార్మేడి భీంరావ్, తుడుం దెబ్బ మండల కోకన్వీనర్ కనక అమృత్ రావు, ఐటీడీఏ మాజీ డైరెక్టర్ మెస్రం భీమ్‌రావు, మాజీ సర్పంచ్ జనక్ మారుతి, నాయకులు గేడం సురేష్, మడావి లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఐసీటీసీ కౌన్సిలర్ ఉద్యోగానికి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మొబైల్ ఐసీటీసీ కౌన్సిలర్ పోస్టుల కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు డీఎంహెచ్ఓ కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సైకాలజీ, సోషల్ వర్క్, సోషియాలజీ, ఆంత్రోపాలజీ, హ్యూమన్ డెవలప్‌మెంట్, నర్సింగ్‌లో గ్రాడ్యుయేట్ డిగ్రీ హోల్డర్, నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్ కింద కౌన్సెలింగ్, విద్యలో 3 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని పేర్కొన్నారు. దరఖాస్తు ఫారంలను ఈనెల 13 వరకు కుష్టు నివారణ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

పారితోషికం లేని సర్వేలను చేయించకూడదు

- బీసీజీ సర్వేను రద్దు చేయాలి
- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమొల్ల కిరణ్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆశాలతో పారితోషికం లేని పనులను చేయించకూడదని బీసీజీ సర్వేను రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న సర్వేల బిల్లులను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆశా యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశాల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యాయని అన్నారు. కనీస వేతనాలు చెల్లించకుండా ఎవరికీ పట్టనట్టు వ్యవహరిస్తున్నాయని అన్నారు. అరకొర పారితోషికాలతో చేతులు దులుపుకుంటున్నాయన్నారు. పనుల విషయంలో మాత్రం భిన్నంగా ప్రతీ కార్యక్రమానికి, సర్వేను ఆశాలతో చేయిస్తూ వెట్టిచాకిరీ చేయించుకుంటున్నాయన్నారు. ప్రభుత్వాల ఈ ద్వంద్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే అనేక పనులు సర్వేలతో ఆశాలు సతమతమవుతుంటే చాలదన్నట్టు బీసీజీ సర్వే పేరుతో మరింత పనిభారాన్ని మోపేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందన్నారు. దీన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న సర్వేల బిల్లులు చెల్లించాలని, ఆశాలకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ పెన్షన్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని రూ.50 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. యూనిఫామ్ రిజిస్టర్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని, రిమ్స్‌లో ఆశాలకు వెయిటింగ్ రెస్ట్ రూమ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పరిష్కరించని యెడల రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.శోభ, ఎం.సుజాత కోశాధికారి సవిత, నాయకులు కాంత, ఆశా, పద్మ, శాంత, దీక్ష, పుష్ప, శ్రీలత పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీ ఇన్‌చార్జి వీసీపై ప్రభుత్వ పెద్దల ఆగ్రహం

- ఎట్టకేలకు దిద్దుబాటు చర్యలు



నవతెలంగాణ-ముధోల్

గత ఐదు రోజులుగా బాసర ట్రిపుల్ ఐటీలో వీసీ వెంకటరమణ రాజీనామా చేయాలని, తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని విద్యార్థులు శాంతియుతంగా నిరసన చేపట్టారు. అయితే తరుచు నిరసనలతో ప్రభుత్వానికి మంచిది కాదన్న ఉద్దేశంతో ప్రభుత్వ పెద్దలు వీసీ వెంకటరమణ తీరుపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. ట్రిపుల్ ఐటీ విద్యార్థుల నిరసనపై ఎమ్మెల్సీ కోదండరాం, స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్ కూడా స్పందించారు. ట్రిపుల్ ఐటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని వారు ప్రకటించిన విషయం తెలిసిందే. వీసీ వెంకటరమణపై విజిలెన్స్ ఎంక్వయిరీ చేపట్టాలని ఓయూ విద్యార్థి జేఏసీ అధ్యక్షుడు సర్దార్ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. దీంతో పాటు ప్రభుత్వ పెద్దలు కూడా ఆగ్రహం వ్యక్తం చేయటంతో వీసీ ఆగ మేఘాల మీద హైదరాబాద్ నుంచి ట్రిపుల్ ఐటీకీ చేరుకొని ఎట్టకేలకు దిద్దుబాటు చర్యలు తీసుకున్నారని ప్రచారం జరుగుతోంది. పరిపాలన పరమైన సిబ్బందితో వీసీ మాట్లాడారు. అనంతరం వీసీ విద్యార్థులను బ్రతిమిలాడుకొని తాత్కాలికంగా సోమవారం నుంచి నిరసనను వాయిదా వేయించారని, పలు విద్యార్థి సంఘాలు మంగళవారం ఆరోపించారు. తమ సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించకుంటే మళ్లీ తమ భవిష్యత్ కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని విద్యార్థులు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ట్రిపుల్ ఐటీ విద్యార్థులు తరచు నిత్యం ఏదో ఒక సమస్యపై విద్యార్థుల ఆందోళన చేయటంతో ప్రభుత్వానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీనంతటికీ కారణం వీసీ అనే అభిప్రాయం నిఘువర్గాలు, కాంగ్రెస్ పార్టీ నాయకుల నుంచి ప్రభుత్వం పెద్దల దృష్టికి వెళ్లింది. దీంతో వీసీ దిద్దుబాటు చర్యలు తీసుకోలేక తప్పలేదని పలువురు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా ఇన్‌చార్జి వీసీ తీరుపై పలువురు మండిపడుతున్నారు.

సర్వే చేసినంత మాత్రాన ప్రాజెక్టు నిర్మించినట్టు కాదు

- పై అధికారులకు పంపడానికే ఈ సర్వే రిపోర్ట్
- ఎవరూ అధైర్యపడొద్దు : ఆర్డీఓ



నవతెలంగాణ-నేరడిగొండ

మండలంలోని కుప్టి గ్రామంలో హైడల్ ప్రాజెక్ట్ స్థలాన్ని సర్వే చేయనీయకుండా అధికారులను గ్రామస్తులు అడ్డుకుంటున్నారని ఆర్డీఓ వినోద్ అన్నారు. మంగళవారం ఆయన కుప్టి, కుమారి గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా కుమారి గ్రామంలో కుప్టి హైడల్ బ్రిడ్జ్‌కు సంబంధించి గ్రామస్తులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆర్డీఓతో వారి సమస్యలను వివరించారు, గ్రామస్తులు కుప్టి హైడల్ ప్రాజెక్టు చేయడానికి సర్వే చేస్తున్నారని సర్వే చేసిన తర్వాత మాకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తారని అలా చేయడం వల్ల బ్రతుకుతెరువును కోల్పోతామని సర్వే నిర్వహించిన తర్వాత ప్రభుత్వం వారికి నచ్చిన విధంగా మాకు ప్రాజెక్టు ప్రాంతంలో ఉన్న భూములకు స్థలాలకు నిధులు చెల్లించి మిగతా చుట్టుపక్కల ఉన్న భూములను పట్టించుకోకపోతే మా పరిస్థితి ఏంటి, అంతేకాకుండా మాకు కనీసం గిట్టుబాటు ధర అయ్యే విధంగా అయినా నిధులు ఇచ్చినట్లయితే మాకు వేరే ప్రాంతంలో వ్యవసాయ భూములను గాని తీసుకోవడానికి అనుకూలంగా ఉంటుంది, అంతేకాకుండా ఇండ్ల స్థలాల కోసం ప్రాజెక్టు ప్రాంతంలో ఉన్న గ్రామాల వాసులకు ఇండ్ల స్థలాలు కేటాయిస్తే బాగుంటదన్నారు. పునరావాసం కల్పించిన తర్వాత అప్పుడు మీ పనులు ప్రారంభిస్తే బాగుంటుందన్నారు, కానీ పునారవాసం కల్పించకుండా ఉన్న పంట పొలాలను కోల్పోయి అంధకారంలో మాత్రం పారివేయొద్దని గ్రామస్తులు కోరారు. ఈ సందర్భంగా, ఆర్డీఓ వినోద్ మాట్లాడుతూ మీరు ఎటువంటి అధైర్య పడవద్దు అని ఇప్పుడు నిర్వహిస్తున్న సర్వే ఎన్ని ఎకరాల భూమి ప్రాజెక్టు నిర్మాణంలో పోతుందని నిర్ధారించడానికి మాత్రమేనని అంతకుమించి మీకు తెలియకుండా ఈ సర్వే నిర్వహించి ప్రాజెక్టు నిర్మించడానికి కాదని మీరు అధైర్య పడవద్దని అన్నారు, ప్రభుత్వం ప్రజలకు అండగానే ఉంటుందని ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా ఎటువంటి నిర్ణయాలు ప్రభుత్వం తీసుకోదని అన్నారు. గ్రామస్తులు ప్రాజెక్టుకు ఎన్ని ఎకరాలైతే అవసరము అంతవరకే తీసుకుంటాము అంటే చుట్టుపక్కల తలో ఎకరం రెండెకరాలు మిగిలిపోతే ఆ వ్యవసాయ భూమిని చేసుకోవడం ఎలా అని ఆర్డిఓ మోహన్‌తో గ్రామస్తులు అన్నారు. అలా అయితే మేము వ్యవసాయ భూములను ఇవ్వడానికి ఒప్పుకోమని అన్నారు, ఒకవేళ మిగిలిపోయినట్టు అయితే ఆ భూమి కోసం మళ్లీ ఆ ప్రాజెక్టును దాటుకుని ఎలా రావాలి మళ్లీ ఇలా వ్యవసాయం చేసుకోవాలి లేకపోతే ప్రాజెక్టు నిండిపోయి మిగిలి ఉన్న వ్యవసాయ భూమిలోకి నీరు చేరిపోతుంది, అప్పుడు మా పరిస్థితి ఏంటి అంటూ గ్రామస్తులు వాపోయారు, గ్రామస్తులు అడిగిన దానికి బదులుగా మిగిలిన వ్యవసాయ భూమిని దృష్టిలోకి తీసుకొని కలెక్టర్‌తో చర్చించి ఏదైనా ఆలోచనకు వస్తామని ఆర్డిఓ గ్రామస్తులకు హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో, ఈఈ, డీఈఓ భీమ్‌రావు, తహసీల్దార్ కలీం, ఆర్ఐ నాగోరావు, గ్రామస్తులు భీమ్ రెడ్డి, చంద్రశేఖర్, మందుల రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ ఇన్ చీఫ్ మోహన్‌ను కలిసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నేరడిగొండ

ఆర్ అండ్ బి ఇంజినీరింగ్ ఇన్ చీఫ్ మోహన్‌ని హైదరాబాద్‌లో వారి కార్యాలయంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బోథ్ నియోజకవర్గంలో దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతులు చేయించాలని, అదేవిధంగా నియోజకవర్గంలో మంజూరైన రోడ్లకు టెండర్ల ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఆర్ అండ్ బి ఇంజినీరింగ్ ఇన్ చీఫ్ మోహన్ తక్షణమే ఆదిలాబాద్ ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివేదికను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఆర్ అండ్ బి లో మంజూరైన రోడ్ల టెండర్లు కూడా త్వరగా పూర్తి చేస్తామని అన్నారు. వీరి వెంట మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ తిరుమల్‌గౌడ్ ఉన్నారు.

ట్రిపుల్ ఐటీకి రెగ్యులర్ వీసీని నియమించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బాసర ట్రిపుల్ ఐటీకి రెగ్యులర్ వీసీని నియమించాలని పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌ను విడుదల చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మడావి గణేష్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, ప్రస్తుతం ఉన్న వైస్ ఛాన్సలర్‌ను తొలగించాలని, రెగ్యులర్ వైస్ ఛాన్సలర్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్య ఫీజు రియంబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ తక్షణమే విడుదల చేయాలని అన్నారు. హాస్టల్లో మెస్ ఛార్జీలు పెంచాలని అన్నారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆందోళన కార్యక్రమం చేపడుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నట్టు పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఎర్రాజి హరీశ్, జిల్లా నాయకులు కనక ప్రథమేష్, పీవైఎల్ జిల్లా నాయకులు మెస్రం మారుతి పాల్గొన్నారు.

ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తా

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



నవతెలంగాణ-ఉట్నూర్

తొలి భూపోరాటానికి నాంది పలికిన ధీరవనిత ఉద్యమకారిణి చాకలి ఐలమ్మ అని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూస్వాములకు, దొరలకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ నిరంతరం పోరాడారని, ఆమెను స్ఫూర్తిగా తీసుకొని, అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడువాలని పిలుపునిచ్చారు. త్వరలో ఉట్నూర్‌లో చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రజక సమాజానికి అండగా ఉంటామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తోందన్నారు. ఏ సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా రజక సంఘం సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లక్కారం మాజీ సర్పంచ్ మర్సుకోల తిరుపతి, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-తలమడుగు

మాజీ జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి తన జన్మదిన వేడుకలను మంగళవారం సాయిలింగి వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయి వృద్ధాశ్రమంలో తన జన్మదినం వృద్ధుల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మండలంలోని అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులు, అండదండలతో మండల జెడ్పీటీసీగా పనిచేసి తన వంతుగా మండల ప్రజలకు సేవ చేశానని అన్నారు. తన జన్మదిన వేడుకలకు స్నేహితులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తన జన్మదినం జరుపుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. మండల ప్రజల దీవెనలు ఎల్లప్పుడూ నాపై ఉండాలన్నారు. మండల ప్రజలు కూడా పాడి పంటలతో సమృద్ధిగా పంటలు పండి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు కళ్యాణం రాజేశ్వర్, ప్రతాప్, కమలాకర్, పూర్ణచందర్, పోశెట్టి, రావుల నారాయణ, వెంకట్ యాదవ్, చల్ల దేవన్న, రామచందర్, రఫీక్, అశోక్, గంగారాం, రామచందర్, మల్లేష్, పోచ్చన్న, రాజమల్లు, ప్రవీణ్‌రెడ్డి, సాంబశివ, బాబుఖాన్, దేవిదాస్, జ్ఞానేశ్వర్, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుంటాల రాములు అన్నారు. మంగళవారం మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుంటాల రాములు మాట్లాడుతూ 23 ఏండ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు పౌష్టికాహారం పెట్టుతున్నారన్నారు. వేతనాలు సక్రమంగా ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయిస్తున్నారని ఆరోపించారు. పని తగ్గ ప్రతిఫలం ఇవ్వడం లేదని మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాకముందు మధ్యాహ్న భోజన కార్మికులు పది వేలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు నేరవేర్చాలేదన్నారు. కోడి గుడ్ల బిల్లులు ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని, అవి ఇవ్వకుండా విద్యార్థులకు గుడ్లు ఇవ్వాలని, బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కార్మికులు సుప్రీం కోర్టు సూచన మేరకు రూ.26 వేల వేతనంతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని అన్నారు. యూనిఫాం, కోడి గుడ్ల బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు నాందేవ్, రాంబాయి, అనిల్, ఇస్రు, నాగమణి, పుష్పలత, శ్రీదేవి, లక్ష్మీ, సుజాత పాల్గొన్నారు.

పశువైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని ఝరి, అర్లి(కె) గ్రామాల్లో మంగళవారం పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు, దానిని రైతులు, పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి దుద్‌రాం అన్నారు. గ్రామాల్లో మేకలు, గొర్రెలు, తమ పశువులకు టీకాలు వేయించాలని కోరారు. దగ్గు, దమ్ముతో పాటు పారుడు రోగం, డయేరియా రాకుండా పీపీఆర్ టీకాల శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ శిబిరం ఈ నెల 18వ తేదీ వరకు కొనసాగనున్నట్టు తెలిపారు. వైరస్ వల్ల వచ్చే వ్యాధి కనుక ఒక గొర్రెలకు సోకిన మరో వాటికి మంద మొత్తానికి సోకే అవకాశం ఉందని అన్నారు. రైతులు, గొర్రెల, మేకల పెంపకం దారులు టీకాలు వేయించాలని కోరారు. ఈ వైద్యశిబిరంలో సిబ్బంది హరీశ్, సౌమ్య, విజయ్, గోపాల మిత్రులు గంగన్న, రాజు, జంగు, గ్రామపెద్దలు పెందూర్ దివ్య మాధవ్, గొర్రెల, మేకల కాపరులు పాల్గొన్నారు.



ఈపీ ఫిట్టర్ ఉద్యోగోన్నతికి పరీక్షలు

నవతెలంగాణ-రెబ్బెన



బెల్లంపల్లి ఏరియా వర్క్ షాప్ వద్ద బెల్లంపల్లి రీజియన్‌లోని శ్రీరాంపూర్, బెల్లంపల్లి, మందమర్రి పరిధిలో అండర్ గ్రౌండ్ ఫిట్టర్ ఉద్యోగులకు ఈపీ ఫిట్టర్ ట్రైయినీ ఉద్యోగోన్నతుల కోసం ప్రాక్టికల్ పరీక్ష నిర్వహించారు. 17 మంది ఫిట్టర్ ఉద్యోగులు పరీక్షలకు హాజరయ్యారు. అభ్యర్థులకు పలు అంశాల్లో వారి నైపుణ్యాన్ని అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం కే.రాజమల్లు, ఏరియా ఇంజినీర్ భీంరావ్ జాడే, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ పర్సనల్ అధికారి ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఒప్పంద ప్రాతిపదికన వైద్యాధికారుల పోస్టుల భర్తీ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జాతీయ ఆరోగ్య పథకంలో ఒప్పంద ప్రాతిపదికన మంజూరైన ప్రధాన మంత్రి జన్‌మన్ ఎంఎంయూ యూనిట్‌కు ఖాళీగా ఉన్న వైద్యాధికారుల పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం భట్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ ఆరోగ్య పథకం కింద 8 వైద్య అధికారుల పోస్టులను భర్తీ చేసేందుకు ఈ నెల 12న ముఖాముఖి పద్ధతిన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు ఎంబీబీఎస్ పూర్తి చేసి రాష్ట్ర వైద్య పరిషత్‌లో రిజిస్టర్ చేయబడిన 6 నెలల సోనోలాజి కోర్సు పూర్తి చేసి ఉండాలన్నారు. అభ్యర్థులు దరఖాస్తుతో పాటు తమ నిజ ధృవపత్రాలు, గెజిటెడ్ అధికారితో సంతకం చేసిన ధృవపత్రాల నకలు ప్రతులతో ఈనెల 12న ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 4 గంటలలోపు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో గల వైద్యాధికారి కార్యాలయంలో హాజరు కావాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత ఐలమ్మ

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే
- కలెక్టరేట్‌లో ఐలమ్మకు ఘన నివాళ్లు



ఆసిఫాబాద్ : ఐలమ్మ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యేలు, అధికారులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

పెత్తందార్ల దోపిడితనానికి అడ్డు నిలిచి తెలంగాణ తెగువతో మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. కలెక్టరేట్ ఆవరణలో బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి సజీవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలకు అదనపు కలెక్టర్ దాసరి వేణు, ఆసిఫాబాద్, సిర్పూర్ ఎమ్మెల్యేలు కోవలక్ష్మి, పాల్వాయి హరీష్ బాబు, ఆర్డీఓ లోకేశ్వరరావుతో కలసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ



రెబ్బెన : ఐలమ్మ చిత్రపటానికి పుష్పాంజలి సమర్పిస్తున్న అధికారులు

తెలంగాణ తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. అంత గొప్ప వనితకు తెలంగాణ రాష్ట్ర సాధన తర్వాత అధికారికంగా ఆమె జయంతి, వర్ధంతి వేడుకలు నిర్వహించి ఘనమైన నివాళి అర్పిస్తున్నట్లు తెలిపారు. ఐలమ్మ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఎంతో మంది వివిధ కులాలకు చెందిన వారు అమరులయ్యారన్నారు. వారందరినీ గుర్తుంచుకోవడంతో పాటు వారి సేవలు స్ఫురించేలా జిల్లా కేంద్రంలో మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరారు. సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ జాగీర్దారులు, భూస్వాముల అణిచివేతను ఎదిరించి అణగారిన వర్గాల సంక్షేమం కోసం పోరాడిన చాకలి ఐలమ్మ అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. మహనీయులు ఆచరించి చూపిన మార్గాలను ఆచరించి వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ అలీబిన్ అహ్మద్, జిల్లా రజక సంఘం అధ్యక్షుడు కడతల మల్లయ్య, మాలీ సంఘం అధ్యక్షుడు శంకర్, రజక, వెనకబడిన తరగతుల సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బీసీ సంఘం ఆధ్వర్యంలో...

చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని బీసీ సంఘ భవనంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ రమేష్, ఆదిమ గిరిజన కొలాం సేవా సంఘం రాష్ట్ర నాయకులు ఆత్రం భీంరావు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పురుషోత్తం బాలేష్, ప్రధాన కార్యదర్శి గాజుల జక్కయ్య, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు వైరేగడే మారుతి, ప్రచార కార్యదర్శి మిట్ట తిరుపతి, మాలీ సంఘం జిల్లా అధ్యక్షులు నాగోసె శంకర్, బీసీ సంఘాల నాయకులు సామల సాయి, డాక్టర్ బలరాం పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని అంక్సాపూర్ గ్రామంలో ఐలమ్మ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవ్, మాదిగ మహిళ సమైక్య ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ అధ్యక్షురాలు రేగుంట యశోద, మండలం నాయకురాలు పోల్కార్ సుజాత, రేగుంట కావ్య, జంగపల్లి రేణుక, లక్ష్మి వడ్లూరి కళావతి, రేగుంట ఉమ, రమాబాయి, అంబేద్కర్ గ్రామ కమిటీ మహిళలు దుర్గం దేవిక, దుర్గం మనీషా, దుర్గం తారాబాయి, సోనీ, లక్ష్మీబాయి పాల్గొన్నారు

రెబ్బెన : చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను తహసీల్దార్ కార్యాలయంలో అధికారికంగా నిర్వహించారు. రజక సంఘం నాయకులతో కలిసి తహసీల్దార్ రామ్మోహన్ రావు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కడతల మల్లయ్య, తక్కలపల్లి మాజీ ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, రజక మండల నాయకులు రామడుగుల శంకర్, డిప్యూటీ తహసీల్దార్ వరలక్ష్మి, ఆర్ఐప్రేమ్ కిరణ్, రోళ్లపాడుమాజీ ఉప సర్పంచ్ కొడిపే వెంకటేష్, రెబ్బెన మాజీ ఉపసర్పంచ్ శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు జుముడి ఆనంద్, వార్డ్ మెంబర్ గోగర్ల రాజేష్, ఎర్గటి రామన్న పాల్గొన్నారు.

సిర్పూర్(టి) : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు నాడు నైజం ప్రభుత్వాన్ని ఎదురించి రైతుల హక్కుల కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మను యువతీ, యువకులు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని మండల రజక సంఘం నాయకులు అన్నారు. బుధవారం తెలంగాణ వీరనారీ చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని మండల కేంద్రంలో నిర్వహించారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు బండు, హనుమంతు, శంకర్, రాజయ్య, భీమయ్య, అనిల్, సాయి, రామ, లక్ష్మణ్, చంద్రగిరి తులసిదాస్ పాల్గొన్నారు.



సిర్పూర్(టి) : ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు

సేవాభావంతో విధులు నిర్వర్తించాలి

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జాతీయ ఆరోగ్య పథకం కింద ఒప్పంద పద్ధతిన నియమితులైన వారు సేవా భావంతో విధులు నిర్వహించాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో నూతనంగా ఒప్పంద పద్ధతిన స్టాఫ్ నర్స్, ఎంఎల్‌హెచ్‌పీ, ఫార్మాసిస్టులు, ఇతర క్యాడర్లలో నియమితులైన వారికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం భట్‌తో కలిసి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ ఆరోగ్య పథకం క్రింద 58 మందిని ఒప్పంద పద్ధతిన నియమించడం జరిగిందని తెలిపారు. అన్ని వృత్తులలో వైద్య వృత్తి చాలా గొప్పదని, ప్రజల ప్రాణాలను కాపాడటం బాధ్యతగా తీసుకోవాలని, సేవా భావంతో తమ వృత్తిని నిర్వహించాలన్నారు. వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు నియంత్రించేందుకు తమ వంతు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్లను నియమించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని రెబ్బెన మండలం ఖైర్‌గాం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్లను నియమించాలని మాజీ ఉప సర్పంచ్ నిక్కొండ వెంకటరమణచారి కోరారు. సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్‌ను కలిసి ఈ విషయమై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖైర్‌గాం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల 2004 సంవత్సరానికి ముందు నుండే అప్గ్రేడ్ అయిందని, కానీ అప్పటి నుండి నేటి వరకు కూడా ఈ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్లను నియమించలేదన్నారు. నూతనంగా వచ్చిన జీఓ నెంబర్ 25 ప్రకారంగా 100 పిల్లలు ఉంటే గణితం లేదా భౌతిక శాస్త్రం బోధించే ఉపాధ్యాయులను ఇద్దరినీ నియమించాల్సి ఉందన్నారు. జిల్లా కేంద్రానికి కేవలం 10 కిలోమీటర్లలోపే ఉన్న పాఠశాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. గ్రామీణ విద్యార్థుల ఆశయాల మేరకు విద్యా ప్రమాణాలు పెంచడానికి రాబోయే డీఎస్సీ నియామకంలో ఖైర్‌గాం ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్లను నియమించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ రావు, తుమోజు వెంకటేష్ చారి ఉన్నారు.

గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు చేపట్టాలి

- జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్



నవతెలంగాణ-దహెగాం

గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని ఐనం, చిన్న రాస్పల్లి, బామానగర్, బోర్లకుంట గ్రామాల్లో నిర్వహించిన హెల్త్ క్యాంప్‌లను సందర్శించారు. వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని గ్రామాల్లో క్లోరినేషన్ చేపట్టాలని సూచించారు. అలాగే గణేష్ నిమజ్జన ఏర్పాట్లను చేయాలని, గ్రామాల్లో ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయిస్తు సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేందర్, ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వినాయక మండపల వద్ద అన్నదానాలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని ఎన్జీఓస్ కాలనీలోని గణేష్ మండలి వద్ద మంగళవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)దాసరి వేణు పాల్గొన్నారు. గణేష్ మండలి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానంలో పాల్గొని ఆయన భక్తులకు భోజనం వడ్డించారు. కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ ఉద్యోగులు, ఎన్జీఓస్ కాలనీ భక్తులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు

మహిళలు కుంకుమ పూజలను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. మంగళవారం ఆసిఫాబాద్ పట్టణంలోని సాయినివాడలో వెలసిన శివ సాయి గణేష్ మండలి ఆధ్వర్యంలో గణేశునికి ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు మండపాన్ని అందంగా ముస్తాబు చేసి గణేశున్ని లక్ష వస్త్రంతో అలంకరించారు. అర్చకుడు మహేష్ ఆధ్వర్యంలో గణనాథునికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మండపంలో చేపట్టిన కుంకుమ పూజలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని ఉపసంహరించుకోవాలి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్



కలెక్టర్ వెంకటేష్ ధోత్రేకు వినతిపత్రం అందిస్తున్న ఏఐటీయూసీ నాయకులు, ఎండీఎం కార్మికులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం సెంట్రలైజ్ కిచెక్ విధానాన్ని తీసుకువచ్చేందుకు యత్నిస్తుందని దీన్ని ఉపసహరించుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ వెంకటేష్ ధోత్రేతో పాటు డీఈఓ అశోక్‌కు వేరేవేరుగా వినతిపత్రాలు అందించి సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని తీసుకువచ్చేందుకు చుస్తున్నారని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఎన్నో ఎండ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్న వేతనాలు సక్రమంగా లేవన్నారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, 25 సంవత్సరాల నుండి సుమారుగా 54,000 మంది మధ్యాహ్న భోజన కార్మికులు చాలీచాలని వేతనాలు తీసుకుంటూ పని చేస్తున్నారన్నారు. ప్రభుత్వం శ్రమ దోపిడీకి గురిచేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వంట కార్మికులకు ఉద్యోగ భద్రతకు జీఓ విడుదల చేయాలని, కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్, బోనస్, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కార్మికులు రూ.10000 వేతనం చెల్లించే విధంగా జీఓ విడుదల చేయాలన్నారు. మెనూ చార్జీలు రూ.25 ఇవ్వాలని, కోడిగుడ్డు, గ్యాస్ వంట సరుకులు ప్రభుత్వమే ఇవ్వాలని, పెండింగులో ఉన్న బిల్లులు వెంటనే ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టి.దివాకర్, మధ్యాహ్నం భోజన పథకం వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు కాంతమ్మ, ప్రధాన కార్యదర్శి బుజ్జమ్మ, ఉపాధ్యక్షురాలు ఎస్.విజయ, ఎం.లక్ష్మి, కోశాధికారి ఆశక్క, మధ్యాహ్న భోజనం కార్మికులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

- నోడల్ అధికారి గావుడె హనుమంతు



నవతెలంగాణ-కౌటాల

విద్యార్థులకు మంచి నాణ్యమైన భోజనం అందించాలని మండల నోడల్ అధికారి గావుడె హనుమంతు అన్నారు. మంగళవారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మూడు, ఆరు, తొమ్మిది తరగతుల విద్యార్థులకు నేషనల్ అచ్యుమేంట్ సర్వే పరీక్షను నిర్వహించారు. ఈ సర్వే పరీక్షలను నోడల్ అధికారి గావుడె హనుమంతు పరిశీలించారు. అదే విధంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యత లోపం లేకుండా చూసుకోవాలని సూచించారు. వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. ఆయన వెంట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నారాయణ సింగ్ ఉన్నారు.

పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

నవతెలంగాణ-సిర్పూర్(టి)



సమావేశంలో మాట్లాడుతున్న పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను సమస్యలను పరిష్కారించే దిశగా ఆలోచనలు చేయాలని పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఏటుకూరు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పీఆర్టీయూ టీఎస్ మండల శాఖ సర్వసభ్య సమావేశాన్ని మేడి లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నూతన శాఖను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ ఎన్నికకు ఎన్నికల అధికారిగా జాడి దేవాజీ, ఇందారపు ప్రకాష్‌లు వ్యవహరించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల జనరల్ ప్రావిడెంట్ ఫండ్‌లో రుణాలు, పాక్షిక ఉపసహరణ బిల్లులు గత రెండు సంవత్సరాల నుంచి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అదే విధంగా తెలంగాణ స్టేట్ జనరల్ ఇన్సూరెన్స్ పథకం పూర్తి అయిన ఉపాధ్యాయులు ఉపసంహరణకు రెండు సంవత్సరాల నుంచి ఎదురు చూస్తున్నారని తెలిపారు. సప్లమెంటరీ బిల్లులన్ని రెండు సంవత్సరాల నుంచి ట్రెజరీలో ఈ కుబేర్‌లో మాత్రమే ఉంటున్నాయని పేర్కొన్నారు. వెంటనే ఉపాధ్యాయుల వ్యక్తిగత ఖాతాలో జమ అయ్యే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, ఉపాధ్యాయులు దొంతి రాజు వేణుగోపాల్, సదాశివుడు, జావిద్ అహ్మద్, శ్రీకాంత్, అనిల్, సహదేవుడు, వెంకటరమణ, సుధాకర్, పవన్, జ్యోతి, చిన్న అంకు, సరిత, షభానా బేగం, యాష్మిన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు పంపిణీ



నవతెలంగాణ-సిర్పూర్(టి)

మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత ఉర్దూ మీడియం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఐటా(ఆల్ ఇండియా ఐడల్ టీచర్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో సోమవారం స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సాంబశివుడు మాట్లాడుతూ విద్యార్థుల వసతుల కల్పనకు ఆల్ ఇండియా ఐడల్ టీచర్స్ అసోసియేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపించి బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ మజార్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని 8 సంవత్సరాల నుండి పిల్లలకు ఉచితంగా బ్యాగులు పంపిణీ చేస్తున్న ఐటాను అభినందించారు. వీరిని ఆదర్శంగా తీసుకొని మరిన్నీ స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలోని పేదలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఐటా సిర్పూర్ యూనిట్ అధ్యక్షులు అజీజ్ ఖాన్, పాఠశాల ఎస్ఎంసీ మాజీ చైర్మన్ ఇఫ్తత్ హుస్సేన్, సీఆర్పీ పవన్, ఉపాధ్యాయురాలు షహనా సుల్తానా పాల్గొన్నారు.

12న స్పాట్ అడ్మిషన్ కౌన్సెలింగ్

నవతెలంగాణ-సిర్పూర్(టి)

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో సంస్థలో నడుస్తున్న జిల్లాలోని ఐదు పాఠశాలలో ఆరో తరగతి నుండి తొమ్మిదవ తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా అధికారి డి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 2024 25 విద్యా సంవత్సరంలో నిర్వహించిన ఐదో తరగతి ప్రవేశ కోసం విజిసెట్ సెట్, ఆరో తరగతి నుండి తొమ్మిదో తరగతి వరకు బీఎల్‌వీ సెట్ అర్హత పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. సీట్ల భర్తీ కోసం నిర్వహించిన కౌన్సెలింగ్‌లో సీట్లు పొందని అభ్యర్థులకు స్పాట్ కౌన్సిలింగ్‌ను ఈనెల 12న ఉదయం 9 గంటల నుండి మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ స్పాట్ అడ్మిషన్లు గతంలో నిర్వహించిన ఫేస్‌లలో సీట్లు పొంది అలాట్మెంట్ చేసిన పాఠశాలలో అడ్మిషన్ కాకుండా ఉన్నవారికి తొలి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ కౌన్సెలింగ్‌లో ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులతో సీట్లు భర్తీ చేయ్యనున్నట్లు తెలిపారు. ఈ స్పాట్ కౌన్సిలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులు తమ వెంట ఆయా ప్రవేశ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్, అడ్మిషన్ అలాట్మెంట్ రిజిస్టర్, అర్హత కలిగిన ఒరిజినల్ సర్టిఫికెట్, జిరాక్స్ పత్రాలను తీసుకొని రావాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఎలాంటి సందేహాలున్న ఆయా సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల విద్యాలయాల్లో నివృత్తి చేసుకోవచ్చని సూచించారు.

నేడు కల్యాణలక్ష్మీ షాదీముబారక్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-వాంకిడి

మండల కేంద్రంలో కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు పంపిణీ చేయడం జరుగుతుందని తహసీల్దార్ మహమ్మద్ రియాజ్ అలీ తెలిపారు. లబ్ధిదారులు ఉదయం 10 గంటలకు కార్యాలయంలో హాజరుకావాలని సూచించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
బుధవారం | సెప్టెంబర్ 11, 2024 | www.navatelangana.com

గణేష్ నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

నవతెలంగాణ-తాండూర్

తాండూర్ మండలంలో గణేష్ నవరాత్రి నిమజ్జన వేడుకలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని తహసిల్దార్ ఇమ్రాన్ ఖాన్ కోరారు. తాండూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పెద్ద చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను సీఐ కుమారస్వామి, ఎంపీడీఓ శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ మండల్ వారికి ఇచ్చిన తేదీల వారిగా నిమజ్జన ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు. శోభయాత్రలో అత్యుత్సాహంతో అసంఘిక కార్యకలాపాలకు పాల్పడరాదని తెలిపారు. నిమజ్జన సమయంలో కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నిమజ్జన జరిగే ప్రదేశాలను వీధిలైట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శోభయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ బందోబస్తు ఏర్పాటు చేసిందన్నారు. ముందస్తు జాగ్రత్తగా గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కిరణ్ కుమార్ మాజీ ఎంపీటీసీ సిరంగి శంకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఈసా, పంచాయతీ కార్యదర్శి దివాకర్ పాల్గొన్నారు.

బురదమయంగా రోడ్డు

నవతెలంగాణ-లక్షెట్టిపేట



లక్షెటిపేట మున్సిపల్ పరిధిలోని మిషన్ కాంపౌండ్ ఏరియాలో నిత్యం రద్దీగా ఉండే రహదారి ప్రమాదకరంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డుపై వాహనాలు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉందని, ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, సంబంధిత మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కాలనీవాసులు, వాహనదారులు కోరుతున్నారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురికి నీరు రోడ్డుపై నిలవడంతో గుంతలు ఏర్పడి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అంతే కాకుండా దోమలు, పాములు విపరీతంగా పెరుగుతున్నాయి.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

- కడెం ప్రాజెక్ట్‌కు మరమ్మత్తులు చేయించాం
- ప్రతి రైతుకి రుణమాఫీ చేస్తాం
- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



నవతెలంగాణ జన్నారం

రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచి, అద్భుతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తోందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం మండలంలోని రాంపూర్, తిమ్మాపూర్, తపాలాపూర్, సింగరాయిపేట, రొటీగూడ, చింతగూడా తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఇటీవల మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించి-ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కడెం ప్రాజెక్ట్‌ను పట్టించుకోలేదని ప్రాజెక్టు డేంజర్ జోన్‌లోకి వెళ్ళిందని దీని మూలంగా లోతట్టు ప్రాంతాలు నీట మునిగి తీవ్ర నష్టం జరిగితే ముంపు ప్రాంతాల గ్రామాలను పట్టించుకోవకుండా గాలికి వదిలేశారని పేర్కొన్నారు. కడెం ప్రాజెక్ట్ మరమ్మత్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.9 కోట్ల 46 లక్షలు కేటాయించి బాగు చేసిందని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంగా నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కడెం ప్రాజెక్టు చెక్కు చెదరకుండా ఇప్పటికి సురక్షితంగా ఉందని పేర్కొన్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను దశలవారిగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లను, కల్వర్టులు బాగు చేయిస్తామన్నారు. పంట నష్టపోయిన రైతులు దిగులు చెందోద్దని ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని పేర్కొన్నారు. గ్రామాలలో అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తామన్నారు. త్వరలో అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు అందజేస్తామని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్త బండారి స్వామి, బొజ్జు పటేల్ ఎమ్మెల్యేగా గెలిస్తే వినాయకుని వద్ద 108 కొబ్బరికాయలు కొడతానని మొక్కుకోగా, నా ముక్కు తీర్చుకునే సందర్భంలో ఎమ్మెల్యే వినాయకుని వద్దకు వెళ్లి వినాయకునికి ప్రత్యేక పూజలు చేసి 108 కొబ్బరికాయలు కొట్టారు. తిమ్మాపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ కార్యకర్త గుండా సురేష్ కుటుంబాన్ని పరామర్శించి, రూ.5000 ఆర్థిక సాయం అందించారు. అనంతరం పలువురు కార్యకర్తలను పరామర్శించారు. తపాలాపూర్ రోటి గూడ చింతగూడ మహమ్మదాబాద్ గ్రామాల్లో పర్యటించి పంట నష్టం రోడ్ల మరమ్మతులు పై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజా మనోహర్ రెడ్డి, ఎంపీడీఓ శశికళ, ఎస్ఐ రాజ వర్ధన్, డిప్యూటీ తహసీల్దార్ రామ్మోహన్‌రావు, ఆర్ఐ బాను చందర్, పార్టీ మండల అధ్యక్షుడు ముజాఫర్ అలీ ఖాన్, ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, నాయకులు సయ్యద్ ఇషాక్, పసియుల్లా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

- బీజేపీ మండల అధ్యక్షుడు మధుసూదన్‌రావు



నవతెలంగాణ-జన్నారం

కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి రైతుకు రూ. రెండు లక్షల రుణమాఫీ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు గుండవరపు మధుసూదన్ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండల కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో దీక్ష నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోసపూరిత మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ తెలంగాణ ప్రజలకు చేసిందేమీ లేదు అన్నారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా అధ్యక్షుడు బెడద గోపాల్, ప్రధాన కార్యదర్శిలు ఎరుకల రమేష్ గౌడ్, బురగడ్డ జగన్, ఎస్టీ మోర్చ జిల్లా మండల అధ్యక్షుడు బద్రినాయక్, బోడ తిరుపతి, జిల్లా కార్యదర్శి కొంతం శంకరయ్య సహాయ కార్యదర్శి, అప్పల జలపతి, మాజీ అధ్యక్షుకడు వీరచారి, గోలి చందు పాల్గొన్నారు.

వీరనారి చాకలి ఐలమ్మ జీవితం ఆదర్శం

- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

నవతెలంగాణ-నస్పూర్



తెలంగాణ సాయుధ పోరాటంలో అందరికీ ఆదర్శంగా నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ జీవితం అందరికీ మార్గదర్శకమని, ఆదర్శప్రాయమని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, రజక సంఘాల నాయకులతో కలిసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ విముక్తి ఉద్యమంలో నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి పొందేందుకు సాగుతున్న పోరు ఐలమ్మ చేరికతో అణగారిన వర్గాల అభ్యున్నతి, భూమి కోసం, భుక్తి కోసం రైతాంగ సాయుధ పోరాటంగా రూపుదాల్చిందని, వీర వనిత చిట్యాల చాకలి ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి దిశానిర్దేశం చేసి చరిత్రలో చిరస్థాయిగా నిలిపిందని, బడుగు బలహీన వర్గాల కోసం, దుక్కి దున్నే వాడిదే భూమి అనే నినాదంతో భూస్వాములకు, రజాకార్ల అఘాయిత్యాలకు, ఆగడాలకు ఎదురు నిలిచిందని అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి, జయంతి సభలను ప్రభుత్వం అధికారికంగా చేపట్టడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమాధికారులు, రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు తంగల్లపెల్లి వెంకటేశం, ప్రధాన కార్యదర్శి పాయిరాల రాములు, ఉపాధ్యక్షుడు ముస్కె చందర్, కమిటీ సభ్యురాలు తడిగొప్పుల భాగ్య, జిల్లా రజక సంఘం అధ్యక్షుడు సంగెం లక్ష్మణ్, తెలంగాణ రజక సమితి జిల్లా అధ్యక్షుడు తంగళ్ళపెల్లి బాపు పాల్గొన్నారు.

సులబ్ కాంప్లెక్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి సులబ్ కాంప్లెక్స్ కార్మికుల సమస్యలు ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న పరిష్కారం కావడం లేదని ఎస్‌సీసీడబ్ల్యూయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న అన్నారు. మంగళవారం సుమంగళి ఫంక్షన్ హాల్‌లో డి.బ్రహ్మానందం(ఎస్‌సీసీడబ్ల్యూయూ) సింగరేణి కాలరీ కాంట్రాక్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుని అధ్యక్షతన సింగరేణి సులబ్ వర్కర్స్ రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా పర్మినెంట్ కార్మికుల అవసరాలకు సింగరేణి యాజమాన్యం సుమారు 200 పైగా సులబ్ కాంప్లెక్స్ లను నిర్మించిందన్నారు. ఈ కార్మికులకు సింగరేణి యాజమాన్యం ఎలాంటి హక్కులు సౌకర్యాలు కల్పించలేదని, సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రెండు దశాబ్దాల పోరాటంలో కేవలం మినిమం వేజ్ అమలు చేస్తున్నారని, కాని సులబ్ కార్మికులు ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేసి అనారోగ్యం పాలైతే ఆదుకునే నాధుడు లేడన్నారు. గత దశబ్ద కాలం నుంచి కూడా సింగరేణిలో సులబ్ కాంప్లెక్స్‌ల వద్ద విధులు నిర్వహిస్తున్న కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఈపీఎఫ్ అమలు చేయాలని పోరాటాలు చేస్తున్నా ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ గాని సింగరేణి యాజమాన్యం స్పందించడం లేదన్నారు. నేడు ఈఎస్ఐ సౌకర్యం లేకపోవడంతో సులబ్ కార్మికులు రోగాల బారిన పడి చనిపోతున్నారని అన్నారు. ప్రధానంగా సులబ్ కార్మికులు వాడే కెమికల్స్ ఫినాయిల్ బ్లీచింగ్ పౌడర్, యాసిడ్, వల్ల కండ్లు, ఊపిరితిత్తులు దెబ్బతింటున్నాయని, గుండె సంబంధిత వ్యాధులు వస్తున్నాయన్నారు. దుర్గంధం శుభ్రం చేయడం వల్ల విపరీతమైన దోమలు ఉన్న ప్రదేశాలలో జీవిస్తున్న కార్మికులకు టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, లాంటి ప్రాణాంతకమైన వ్యాధులు వస్తున్నాయన్నారు. కార్మికులకు తక్షణమే సింగరేణి యాజమాన్యం ఈఎస్ఐ, ఈపీఎఫ్, బోనస్, సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ రాష్ట్ర సదస్సులో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం జ్యోతి, ప్రగతిశీల జిల్లా ప్రధాన కార్యదర్శి అరుణ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కోశాధికారి మల్లన్న, సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు గజ్జి మల్లేష్, శోభ, అరుణ, సింగరేణి సులబ్ వర్కర్ నాయకులు ముత్యాల, వెంకటేష్, నరసయ్య, భూమయ్య, రాములు, వెంకటస్వామి అజయ్, విజయ, జ్యోతి, అప్పారావు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగులపై చిన్నచూపు

- మ్యూచువల్ కో ఆపరేటివ్ హౌసింగ్ బోర్డ్ సొసైటీ సభ్యుల ఆవేదన



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రిటైర్డ్ ఉద్యోగులు

నవతెలంగాణ-మంచిర్యాల

మ్యూచువల్ కో ఆపరేటివ్ హౌసింగ్ బోర్డ్ సొసైటీ నిర్వహణ సక్రమంగా లేదని, టీఎన్‌జీఓ సభ్యులు పెత్తనం చెలాయిస్తూ ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారని రిటైర్డ్ సొసైటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బీసీ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో జిల్లాలో పనిచేసిన టీఎన్‌జీఓ ఉద్యోగులకు ప్రభుత్వం నస్పూర్ శివారులోని సర్వే నెంబర్ 42 లో ఇండ్ల స్థలాల కోసం భూములను కేటాయించినట్లు, ఆ భూముల్లో కోర్టుకేసులు ఉండటంవల్ల ఇన్ని రోజులు కాలయాపన జరిగిందన్నారు. కోర్టు తీర్పు తమకు అనుకూలంగా రావడంతో ఇప్పుడు ఇండ్లు కట్టుకుందామని అనుకునే సరికి ప్రస్తుత టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి అవినీతికి పాల్పడుతూ రిటైర్డ్ అయిన ఉద్యోగుల వద్ద నుండి రూ.లక్షలు కాజేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వరుస క్రమంలో మాకు రావాల్సిన ప్లాట్లను వేరే వారికి అప్పజెప్పే ప్రయత్నాలు చేస్తున్నాడని, మా ప్లాట్లు మాకు రావాలంటే శ్రీహరికి లక్షల్లో డబ్బులు ముట్ట జెప్పాలని, ప్రశ్నించిన వారి ప్లాట్లు లేకుండా చేస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుడు నెంబర్లతో ఇండ్ల నిర్మాణానికి పర్మిషన్లు అప్లై చేస్తున్నప్పటికీ మున్సిపల్ అధికారులు చోద్యం చూస్తున్నారని, ఇంటి నిర్మాణం చేసే నిర్వాహకుల ఇంటి నెంబర్‌లు ఒక చోట ఉంటె వారు నిర్మాణం ఇంకొక చోట చేస్తున్నారని, దీనివల్ల గతంలో టీఎన్‌జీఓ సంఘంలో పని చేసి రిటైర్డ్ అయిన ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ తమ సమస్యపై దృష్టి సారించి వారికీ న్యాయం జరిగేలా చూడాలని లేని పక్షాన కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళనలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగులు ఏ పోచయ్య, నర్సారెడ్డి, దేవపాల, డి రాజయ్య, కుర్షిద్ అహ్మద్ ఖాన్, అఫ్జల్ నబి, బషీర్ అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



నవతెలంగాణ-వేమనపల్లి

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, నీల్వాయి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ హరీష్ రాజ్, డిప్యూటీ జిల్లా వైద్యాధికారి సుధాకర్ నాయక్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించి, పేషెంట్లకు అందిస్తున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీ, ల్యాబ్, ఐపీ వార్డ్ ప్రసూతి గదిని, ఐఎల్ఆర్, డీ ఫ్రిజ్‌ను పరిశీలించారు. రోగులకు మంచి వైద్యం అందించడానికి విధుల్లో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పాఠశాలలు, అన్ని గ్రామాలలో ఫీవర్ సర్వే చేయడానికి ప్రాథమిక ఆరోగ్య సిబ్బందికి అవసరమైన సూచనలు అందించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే పేషెంట్లను రిసీవ్ చేసుకుని వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన సర్వీస్‌ను అందించాలని అలాగే త్వరలోనే ముగ్గురు స్టాఫ్ నర్సులను నియమిస్తామని అన్నారు. ఆసుపత్రి సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.రాజేష్, డా అనిల్, హెల్త్ సూపర్‌వైజర్ అపరంజి, ఇన్‌చార్జి సూపర్‌వైజర్ రామ్ శెట్టి బాబు, ఫార్మసిస్ట్ మంజుల, ల్యాబ్ టెక్నీషియన్ సౌందర్య డీఈఓ శివ ప్రసాద్ పాల్గొన్నారు.

అన్యాయాన్ని నిలదీసిన వీరనారి ఐలమ్మ



నవతెలంగాణ-జన్నారం

తెలంగాణలో భూస్వాములు, పటేల్, పట్వారిలకు ధీటుగా నిలబడ్డ వీర వనిత చాకలి ఐలమ్మ అని సీపీఐ(ఎం) మండలం కార్యదర్శి కనికరం అశోక్ అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మండలంలోని పొనకల్ రామాలయం వీధిలో చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆమె తెలంగాణ కోసం చేసిన త్యాగాన్ని కొని ఆడారు. అగ్ర నాయకులు ఐలమ్మ ఇంటికి వచ్చి పోతుండడంతో, దొర గూండాలు పోలీసుల నుండి రక్షించేందుకు ఐలమ్మకు సీపీఐ(ఎం) రక్షణ కల్పించిందని గుర్తు చేశారు. సాయుధ పోరాటం ప్రారంభం కావడంతో ఐలమ్మ కుటుంబంపై కక్ష సాధింపులు పెరిగాయి కుటుంబమంతా చెల్లాచెదురైంది ఆమె కుమారులు లచ్చయ్య సోమయ్యలు సాయిధ సమరంలో దళ కమాండర్లుగా ఏరియా కమిటీ నాయకులుగా ఉండేవారన్నారు. ఐలమ్మ బిడ్డ సోమ నరసమ్మ కొరియర్గా సేవలు అందించిందన్నారు. ఐలమ్మ అజ్ఞాతంలోకి వెళ్లి 50 ఏళ్ల వయసులో నాయకులతో పోటీపడి పనిచేసిందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కే బుచ్చయ్య, కొండగుర్ల లింగన్న, అంబటి లక్ష్మణ్, గుడ్ల రాజన్న పాల్గొన్నారు.

తులం బంగారం అందజేస్తాం

- కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-జన్నారం

పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మి-షాదీముబారక్ పథకం వరమని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి-షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో దోహద పడుతుందన్నారు. ఈ పథకం వల్ల అనేక మందికి లబ్ది చేకూరుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో రూ.లక్షతో పాటు తులం బంగారం అందజేస్తుందని తెలిపారు. పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు, కార్మికుల మధ్య వ్యత్యాసం ఎందుకు..?

జైపూర్ : 2017-18 మధ్య కాలంలో పదవీ విరమణ పొందిన సింగరేణి కార్మికులు ఆర్థికంగా నష్టపోవల్సి వచ్చింది. గ్రాట్యూటీ పేమెంట్ యాక్ట్ 1972 ప్రకారం 2017-18 మధ్య కాలంలో పదవీ విరమణ పొందిన సింగరేణి అధికారులకు రూ.20 లక్షల చొప్పున గ్రాట్యూటీ పొందారు. అదే సమయంలో పదవీ విరమణ పొందిన సింగరేణి కార్మికులకు మాత్రం రూ.10 లక్షల చొప్పున చెల్లించి చేతులు దులుపుకున్నారు. ప్రభుత్వ, ప్రభుత్వరంగ అధికారులైనా కార్మికులైనా గ్రాట్యూటీ పేమెంట్ యాక్ట్ 1972 ప్రకారం సంబంధిత సంస్థ ద్వార నగదు పారితోషికం పొందాల్సివుంటుంది. గ్రాట్యూటీ చెల్లింపుకు సంబంధించి న్యాయసమ్మతమైన అవరోదాలు ఎదురైతే చట్టాలు సవరించి పదవీ విరమణ పొందుతున్న వారికి ఆర్థిక నష్టం జరుగకుండా సంబంధిత సంస్థలు బాధ్యత తీసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. గ్రాట్యూటీకి సంబంధించి 2017-18 మధ్య కాలంలో పదవీ విరమణ పొందిన సుమారు 6 వేల మంది కార్మికులకు ఆర్థికంగా నష్టం జరిగిందని తెలుస్తోంది. దేశంలో బొగ్గు ఉత్పత్తి చేస్తున్న ప్రభుత్వరంగ సంస్థలు రెండు, ఒకటి కోలిండియా లిమిటెడ్ కాగా మరొకటి సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్. మన రాష్ట్రంలో బొగ్గు ఉత్పత్తి చేస్తున్న సింగరేణిలో రాష్ట్ర ప్రభుత్వం వాట 51 శాతం కాగా కేంద్ర ప్రభుత్వం వాట 49 శాతం. సింగరేణిలో పని చేస్తున్న అధికారులు, కార్మికులు నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాలను అధిగమిస్తూ గణనీయమైన లాభాలు గడిస్తుండగా సింగరేణిలో పదవీ విరమణ పొందిన వారికి రూ.20 లక్షల సీలింగ్‌తో గ్రాట్యూటీ చెల్లిస్తున్నారు. ఈ గ్రాట్యూటీ చెల్లింపు అనేది 30 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న వారికి సంవత్సరానికి 15 రోజుల జీతం, 30 సంవత్సరాల సర్వీస్ దాటిన వారికి ప్రతి సంవత్సరానికి 30 రోజుల బేసిక్, కరువు భత్యం కలిపి గుణించి నగదుగా గ్రాట్యూటీ చెల్లిస్తారు. అయితే సింగరేణి, కోలిండియాలో అధికారులకు పే రివీజన్ అమలు చేసిన 2017 జనవరి 1 నుండి గ్రాట్యూటీ సీలింగ్‌ను రూ. 20 లక్షలతో అమలు చేస్తోంది. బొగ్గు గని కార్మికులకు 10వ వేత ఒప్పందం ప్రకారం 2016 జూలై 1 నుండి ఐదు సంవత్సరాల కాల పరిమితో పెరిగిన జీత భత్యాలు చెల్లించారు. ప్రస్తుతం 11వ వేతన ఒప్పందం 2021 జూలై 1 నుండి అమలు చేస్తుండగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్మికులకు సంబంధించిన సీలింగ్ 2018 మార్చి 29 నుండి అమలు చేస్తున్నారు. ఈ విధంగా 2017 జనవరి 1 నుండి 2018 మార్చి 29 మధ్య కాలంలో పదవీ విరమణ పొందిన వారికి రూ.20 లక్షలకు పెంచుకున్న గ్రాట్యూటీ అమలు చేయకుండా అంతకు ముందు అమలుపర్చుకున్న రూ.10 లక్షల గ్రాట్యూటీ సీలింగ్‌తో చెల్లించడం కార్మికులకు ఆర్థికంగా నష్టం జరిగింది. ఈ విధంగా కార్మికులకు జరిగిన ఆర్థిక నష్టాన్ని భర్తీ చేయాలని గ్రాట్యూటీ చట్టం ప్రకారం అధికారులకైనా, కార్మికులకైనా సమంగా గ్రాట్యూటీ చెల్లించాలని పదవీ విరమణ పొందిన కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

కోలిండియాలో కూడా ఇదే వాదం కొనసాగుతోంది.

పక్కనున్న మహారాష్ట్రం చంద్రాపూర్‌లో కోలిండియా అనుబంధ సంస్థ వెస్ట్రన్ కోల్ ఫీల్డ్ లిమిటెడ్‌లో పని చేసి పదవీ విరమణ పొందిన కార్మికుడు ఇమ్మడి మొగిలికి ఈ విషయంలో అక్కడి అసిస్టెంట్ లేబర్ ఆశ్రయించాడు. గత ఏడాది మార్చి నెలలో వెస్ట్రన్ కోల్ ఫీల్డ్ లిమిటెడ్ కార్మికునిగా పదవీ విరమణ పొందిన ఇమ్మడి మొగిలికి రూ. 20 లక్షల గ్రాట్యూటీ సీలింగ్ అమలు చేయాలని అక్కడి అసిస్టెంట్ లేబర్ కమీషనర్ ద్వార ఆర్డర్ పొందినట్లు తెల్సింది. ఒక్క సింగరేణిలో మాత్రమే కాకుండా కోలిండియా పరిధిలో కూడ ఇదే వాదం కొనసాగుతున్నట్లు తెలియవస్తోంది. 1972 గ్రాట్యూటీ పేమెంట్ యాక్ట్ ప్రకారం గ్రాట్యూటీ చెల్లింపుల విషయంలో నియమ నిబంధనల్లో అవసరమైన సవరింపులు తీసుకొచ్చి సర్వీస్ పూర్తి చేసుకుని పదవీ విరమణ పొందుతున్న వారికి న్యాయం చేయాల్సిన బాధ్యతను సంబంధిత సంస్థలు గుర్తించాలని పలువురు విశ్రాంత కార్మికులు కోరుతున్నారు.

చట్ట ప్రకారం సమన్యాయం పాటించాలి


ఆళవందార్ వేణుమాదవ్, సింగరేణి విశ్రాంత ఉద్యోగి



1972 గ్రాట్యూటీ పేమెంట్ యాక్ట్ ప్రకారం ప్రభుత్వ ప్రభుత్వరంగ ఉద్యోగులైనా కార్మికులైన గ్రాట్యూటీ సీలింగ్ అమలులో సింగరేణి యాజమాన్యం సమన్యాయం పాటించాల్సివుంటుంది. ఉద్యోగులకు, కార్మికులకు వేరు వేరుగా వ్యత్యాసం చూపించకుండా ఉద్యోగులకు అమలు చేసినట్లుగా 2017-18 మధ్య కాలంలో పదవీ విరమణ పొందిన వారికి రూ.20 లక్షల సీలింగ్‌తో గ్రాట్యూటీ చెల్లించాలి. ఒకే లక్ష్యం, ఒకే గమ్యం, ఒకే కుటుంబం అనే నినదించే సింగరేణి యాజమాన్యం ఉద్యోగులకు, కార్మికుల మధ్య వ్యత్యాసం చూపించడం సరికాదు. గ్రాట్యూటీ నష్టపోయిన కార్మికులకు బకాయిలతో సహా చెల్లించాలి.

అక్రమ కట్టడాలు కూల్చివేత

నవతెలంగాణ-నస్పూర్



మున్సిపల్ పరిధిలోని సర్వే నెం.42లో గల ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించుకున్న ప్రహరీ గోడను రెవెన్యూ, మున్సిపల్ అధికారులు మంగళవారం కూల్చివేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సతీష్ మాట్లాడుతూ 42 సర్వే నెంబర్లు 30 గుంటల భూమిని ఆక్రమించి ప్రహరీ గోడను నిర్మించారని, ప్రభుత్వ భూమిలో నిర్మించిన ప్రహరీని జేసీబీతో కూల్చి వేశామని తెలిపారు.

రూ.14 లక్షలు లంచం ఇవ్వనందుకే కూల్చివేత

మున్సిపల్ పరిధిలోని 40/2,40/3 పట్టా భూమిలో ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే అక్రమంగా అధికారులు కూల్చివేశారని బాధితులు ఆరోపించారు. అనుమతుల కోసం మున్సిపాలిటీ అధికారులకు అర్జీ పెట్టుకున్న ఇవ్వలేదని, మున్సిపల్ కమిషనర్ రూ.14 లక్షలు డిమాండ్ చేశారని, ఇవ్వకపోవడం వల్లే కక్షతో కూల్చివేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ సతీష్‌ను వివరణ కోరగా ఆరోపణలన్ని వాస్తవాలు కాదని పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
బుధవారం | సెప్టెంబర్ 11, 2024 | www.navatelangana.com

టీపీసీసీ అధ్యక్షుడికి ఘన సన్మానం

నవతెలంగాణ-ముధోల్



తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌ను హైదరాబాద్‌లో మంగళవారం ముధోల్ కాంగ్రెస్ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైనందున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముధోల్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బెజ్జంకి ముత్యంరెడ్డి, బాసర మాజీ సర్పంచ్ మమ్మాయి రమేష్, నాయకులు లింగారెడ్డి, ఓం ప్రకాష్, గజానంద్ పటేల్ పాల్గొన్నారు.

మాల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-బోథ్



మండలంలోని పొచ్చర గ్రామ మాల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బోథ్ మండల మాలసంక్షేమ సంఘం అధ్యక్షుల ఎలుక రాజు, మండల నాయకులు ఉశన్న, సురేందర్, లక్ష్మణ్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బెంబరి రమణ, ఉపాధ్యక్షులు కోల రమణ, ప్రధాన కార్యదర్శి.కోల ప్రశాంత్, సెక్రటరీ బూర్ల ప్రశాంత్, సంయుక్త కార్యదర్శి కోల గంగాధర్, ప్రచార కార్యదర్శి బూర్ల ప్రకాష్, కార్యవర్గ సభ్యులు సురేష్, స్వామి, సందీప్, రాజేందర్, రాము, నడిపెన్నలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరవనిత ఐలమ్మ

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఐలమ్మకు నివాళి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాల్లో భాగంగా మంగళవారం తెలంగాణ సాయుధ పోరాట వీరనారీ ఐలమ్మ 39వ వర్ధంతిని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలోని రిమ్స్ ఎదుట గల ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా సుందరయ్య భవనం నుంచి ఐలమ్మ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ మాట్లాడుతూ ఐలమ్మ దేశముఖ్ విస్నూర్ రాంచంద్రారెడ్డి అనే భూస్వామికి వ్యతిరేకంగా తన భూమిని రక్షించుకోవడం కోసం ఐలమ్మ పోరాడిందన్నారు. భూమి కోసం, భుక్తికోసం, వెట్టి చాకిరి విముక్తికోసం 1946 నుంచి 1951 వరకు జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలక భూమిక పోషించిందని అన్నారు. తన సొంత ఇంటినే కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంగా మార్చి ప్రజలకు చైతన్యం కలిగించిందన్నారు. కుల, మతాలకు అతీతంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని కులం, మతం, రంగు పులిమి బీజేపీ రాజకీయ లబ్ధిపొందే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి వారి రాజకీయ ఎత్తుగడలను చిత్తు చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఐలమ్మ వర్ధంతిని అధికారికంగా జరపడం స్వాగతిస్తున్నామన్నారు. ఐలమ్మకు దండలు వేసి, దండం పెట్టడంతో సరిపెట్టుకోవద్దన్నారు. ఐలమ్మ ఆశయం భూమిలేని పేదలకు భూములు పంచడం, వెట్టిచాకిరి విముక్తి గావించడం అన్నారు. ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేసినప్పుడే ఐలమ్మకు నిజమైన నివాళి అర్పించినట్లు అని అన్నారు. ఐలమ్మ స్ఫూర్తితో పార్టీ శ్రేణులు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తొడసం భీంరావు, జిల్లా కమిటీ సభ్యులు ఆర్.మంజుల, రూరల్ మండల కార్యదర్శి ఎస్.స్వామి, భగత్ నాయకులు ప్రభు, సీఐటీయూ నాయకులు ఆర్.సురేందర్, లింగాల చిన్నన్న, అగ్గిమల్ల స్వామి, సురేష్, పండుగ పొచ్చన్న, సుమన్ తాయి,



రమాకాంత్, వ్యకాస నాయకులు కే.ఆశన్న పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ధీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రిమ్స్ ఆస్పత్రి ఎదుట గల చాకలి ఐలమ్మ విగ్రహానికి కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జీ కంది శ్రీనివాస్‌రెడ్డి పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆమె పోరాట స్ఫూర్తిని కొనియాడారు. ఆనాడు భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అంటూ అభివర్ణించారు. ఆమె ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు గుడిపల్లి నగేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి, కౌన్సిలర్లు బండారి సతీష్, కలాల శ్రీనివాస్, సంద నర్సింగ్, యెల్మెల్వార్ అర్చన రామ్ కుమార్, బీసీ సంఘం అధ్యక్షులు దత్తు, నాయకులు పోరెడ్డి కిషన్, సింగిరెడ్డి రామ్‌రెడ్డి, ఓరగంటి అఖిల్, అనుముల ఉదయ్ కిరణ్, కుర్ర నరేష్, బండారి చిన్నయ్య, సంజీవ్‌రెడ్డి, అశోక్, లస్మన్న ఉన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో...

సమైఖ్యాంధ్రలో కనుమరుగైన తెలంగాణ యోధుల చరిత్ర నేటి తరానికి తెలియజేసేలా వారి జయంతులు, వర్ధంతులను అధికారికంగా నిర్వహించేలా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయాలు తీసుకున్నారని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. చాకలి ఐలమ్మ వీరత్వాన్ని నేడు స్ఫూర్తిగా పొందాలన్నారు. మంగళవారం వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని రిమ్స్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని, ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ తెలంగాణ రాకముందు తెలంగాణా సమర యోధుల చరిత్రను అప్పటి ఆంధ్ర నాయకులూ కనుమరుగు చేశారని అన్నారు. వారి చరిత్రను తెలియజెప్పేలా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారిక కార్యక్రమాలను నిర్వహించారని అన్నారు. పెత్తందారులు, రజాకార్లు, నిజాం సర్కార్‌కు వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మ స్ఫూర్తితో నేటి తరం భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నారాయణ, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చిక్కాల దత్తు, రజక సంఘం పట్టణ అధ్యక్షుడు సంతోష్ పాల్గొన్నారు.

ముధోల్ : వీరనారి చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకుని ఆమె ఆశయాలను కొనసాగించాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణ తెగువ, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పి ఎందరికో ఆదర్శంగా నిలిచిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు కోట్ల శ్యామ్, మున్నూరు కాపు తాలూకా అధ్యక్షుడు రోళ్ల రమేష్, బీజేపీ మండలాధ్యక్షుడు కోరి పోతన్న, మాజీ ఎంపీటీసీలు, దేవోజీ భూమేష్, పోతన్న యాదవ్, నాయకులు టి.రమేష్, మోహన్ యాదవ్, ధర్మపురి శ్రీనివాస్, గంగాధర్, సభ్యులు, భీమన్న మహేష్, నారాయణ, గంగాధర్, బాలు, సాయినాథ్, రమేష్, సాయినాథ్, భోజన్న పాల్గొన్నారు.

తలమడుగు : మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు జక్కులు ఆశన్న మాట్లాడారు. చాకలి ఐలమ్మ వీరనారి గొప్ప పోరాట యోధురాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చంటి, గిరిజన నాయకులు నీలగిరి అశోక్, రజక సంఘ నాయకులు లింగన్న, ఆనంద్, నర్సింగ్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్ : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అడుగుజాడల్లో యువత నడువాలని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఎదుట ఉన్న ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి చాకలి ఐలమ్మ ప్రతీక అని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి, తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన ఆమె తెలంగాణ ప్రజలందరికీ ఆదర్శమని అన్నారు. ఆయన వెంట మావల మండలాధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్‌రెడ్డి, మౌనిష్‌రెడ్డి, ఆదివాసీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ అశోక్, మావల మండల బీసీ సంఘం అధ్యక్షులు అడెల్లు, ప్రభాకర్ వెంకటేష్, గంగన్న పాల్గొన్నారు.

డెటాల్ తాగడంతో విద్యార్థినికి అస్వస్థత

నవ తెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ పట్టణంలోని ఏకలవ్య పాఠశాలలో మంగళవారం ఓ విద్యార్థిని డేటాల్ తాగడంతో అస్వస్థతకు గురైంది. పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ప్రిన్సిపాల్ కనిక ముగ్గురు విద్యార్థినులను మందలించింది. ఇందులో ఒక విద్యార్థిని మనస్తాపం చెంది తోటి విద్యార్థిని వద్ద ఉన్న డేటాల్ తాగింది. ఈ విషయాన్ని ఆమే స్వయంగా ఉద్యోగులకు చెప్పగా వెంటనే వారు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె సురక్షితంగానే ఉన్నట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. దీనిపై ప్రిన్సిపాల్ కనికను వివరణ కోరగా ముగ్గురు విద్యార్థినులను సున్నితంగానే మందలించానని, ఒక విద్యార్థిని డేటాల్ తాగిందని తెలిపారు. విద్యార్థిని తల్లి తండ్రులకు సమాచారం ఇచ్చామని తెలిపారు.

గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందించాలి



నవతెలంగాణ-బోథ్

మండల కేంద్రంతో పాటు సాకెరలో మంగళవారం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లలిత మాట్లాడుతూ గర్భిణుల్లో ఉన్న పౌష్టికాహార లోపాన్ని అధిగమించాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలు, పిల్లల ఆరోగ్య క్షేమంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. రక్తహీనత లోపాలు ఉన్న పిల్లలను గుర్తించి, వారు సాధారణ స్థితికి వచ్చే లాగా సకాలంలో పౌష్టికాహారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ చౌహాన్ సుశీల, ఈశ్వరి, ఏఎన్ఎం చంద్రకళ, ఆశా కార్యకర్త అన్నపూర్ణ, రాధా పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-జైపూర్

సీజనల్‌గా వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ వైద్యులు ముస్తఫా సూచించారు. మంగళవారం పెగడపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో 55 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. జ్వరపీడితులు ఆరుగురి నుండి రక్త నమూనాలు సేకరించి పరీక్షా కేంద్రానికి తరలించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయూష్ వైద్యులు వేద, ఏఎన్ఎం యశోద, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

దళారులతో మోసపోవద్దు

నవతెలంగాణ-నార్నూర్

బ్యాంక్ ఖాతాదారులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, ఖాతాదారులకు ఎటువంటి సమస్యలున్నా నేరుగా సంప్రదించాలని ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ మాలోత్ రవీందర్ నాయక్ అన్నారు. బ్యాంకులో ఎటువంటి దళారీ వ్యవస్థ లేదన్నారు. దళారులను ప్రోత్సహించే ప్రసక్తే లేదని, కొంతమంది బ్యాంకు పేరుతో అమాయక ఆదివాసీ గిరిజనులను రుణమాఫీ చేయిస్తాం, పంట రుణాలు రెన్యువల్ చేయిస్తామంటూ డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అటువంటి వాళ్లని ఖాతాదారులు ఎవరు నమ్మవద్దని సూచించారు.

నత్తనడకన హెచ్‌బీఎల్‌ఆర్‌ఎస్ పనులు

నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ డివిజన్‌లోని కార్మికులు హౌస్ బిల్డింగ్ లోన్ వడ్డీ చెల్లింపు కొరకు దరఖాస్తు చేసుకొని నెలలు గడుస్తున్నా పరిష్కారం కావడం లేదని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో అతిపెద్దదైన శ్రీరాంపూర్ డివిజన్‌లో ఇంటి రుణం తీసుకున్న కార్మికులకు సంస్థ చెల్లించే వడ్డీ కొరకు కార్మికులు దరఖాస్తు చేసుకొని నెలలు గడుస్తోందన్నారు. కార్పొరేట్ నుండి హెచ్‌బిఎల్‌ఆర్‌ఎస్ కొరకు దరఖాస్తు చేసుకున్న కార్మికుల దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని మార్గదర్శకాలున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారన్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

రూ.500కే గ్యాస్ అందించడం హర్షణీయం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అభయహస్తం ద్వారా రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించడం హర్షణీయమని రాంనగర్ కౌన్సిలర్ తుర్పాటి సుజాత భూమన్న అన్నారు. మహాలక్ష్మీ పథకానికి సంబంధించిన వివరాలతో కూడిన కరపత్రాలను రేషన్ దుకాణం వద్ద లబ్దిదారులకు అందజేశారు. రూ.500కే గ్యాస్ సిలిండర్‌ను అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మహాలక్ష్మీ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ పథకం లక్ష్యం ముఖ్యంగా మహిళా సాధికారత, దారిద్ర్య రేఖకు దిగువనున్నవారిపై ఆర్థికభారం తగ్గించడమేనన్నారు. అటు గ్యాస్ సిలిండర్ పొందిన వెంటనే సబ్సిడీ డబ్బులు తమ ఖాతాలో పడుతున్నాయని లబ్దిదారుడు తుర్పటి సత్యన్న తెలిపారు. ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

వినాయకుని వద్ద గరక దండల పోటీలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని బాపునగర్ శారద గణేష్ మండలి వద్ద వినాయకునికి అత్యంత శ్రేష్టమైన గరకతో గజమాలల దండల పోటీలు నిర్వహించారు. మహిళలు వివిధ రకాల పూలు గరకతో దండలు తీసుకవచ్చి పోటీల్లో పాల్గొన్నారు. మొత్తం 15మంది మహిళలు గరకతో దండలు అల్లుకు రాగా అందంగా అల్లగా న్యాయ నిర్ణయితలుగా వ్యవహరించిన కొక్కిరాల అన్నపూర్ణ, రజినీలు విజేతలుగా వ్యవహరించారు. మొదటి బహుమతి సాధన పొందగా, రెండో బహుమతి స్వప్న, మూడవ బహుమతి నాగలక్ష్మీ పొందారు.

ముమ్మరంగా నిమజ్జనం ఏర్పాట్లు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని గొడవల్లి వాగు వద్ద జరిగే వినాయక నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ భుజంగరావు ఆధ్వర్యంలో ముమ్మరంగా చేపడుతున్నారు. వాగు వద్ద ఉన్న పిచ్చి మొక్కలు తొలగించడంతో పాటు భక్తులకు ఇబ్బందులు కాకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిమజ్జనంలో ఎటువంటి ఆటుపోట్లు ఎదురుకాకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వాగు వరకు రహదారి ఏర్పాటు చేయడంతో పాటు అక్కడ మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తున్నట్టు వివరించారు.

ఎస్సీ స్టడీ సర్కిల్ భవన నిర్మాణానికి స్థల పరిశీలన



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

ఎస్సీ స్టడీ సర్కిల్ భవన నిర్మాణానికి మంగళవారం డీఎస్సీడీఓ సునిత కుమారి స్థలాన్ని పరిశీలించారు. మావల మండలంలోని బట్టిసావర్గాం గ్రామపంచాయతీ పరిధిలో సర్వేనెంబర్.72/37లో రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ఎస్సీ స్టడీ సర్కిల్ భవన నిర్మాణం కోసం కేటాయించారు. స్థలాన్ని పరిశీలించి, తగు సూచనలు తెలియజేశారు. స్టడీ సర్కిల్ మొదలై 8సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఇప్పటి వరకు ప్రయివేటు బిల్డింగ్‌లోనే శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయని అన్నారు. 2ఎకరాల స్థలాన్ని కేటాయించిన సందర్భంగా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. త్వరలో బిల్డింగ్ కోసం ప్రభుత్వానికి విన్న విస్తామని తెలియజేశారు. డీఎస్సీడీఓ వెంట ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రమేష్, పూర్ణచందర్, నారాయణరెడ్డి, కిరణ్, నసీర్ ఉన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-నేరడిగొండ

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డీటీసీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నరేందర్ రాథోడ్ అన్నారు. మంగళవారం మండలంలోని తర్నం(కె) గ్రామంలో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అంతేకాకుండా వర్షకాలం నేపథ్యంలో తాగు నీరు కలుషితం అయ్యే అవకాశాలున్నాయని, ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ వాణి, సూపర్‌వైజర్ సంతోష్, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఆశ వర్కర్స్ ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

గ్రామాల్లో కొన్న సాగుతున్న వైద్య శిబిరాలు

నవతెలంగాణ-నార్నూర్

వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో వైద్య శిబిరాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం మండలంలోని గుంజాల గ్రామపంచాయతీ పరిధిలోని సోంజీ గూడలో హెచ్ఈఓ తులసిదాస్ వైద్య సిబ్బందితో కలిసి వైద్యశిబిరం నిర్వహించారు. గ్రామంలో వారిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ముందు జాగ్రత్తగా పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వైద్య శిబిరంలో ఎంఎల్‌హెచ్‌పీ హిమాబిందు, వైద్య సిబ్బంది గోకుల్, మాన్కు బాయి, ఈశ్వరి, నరేందర్ ఉన్నారు.

ప్రశాంత వాతావరణంలో నిమజ్జనోత్సవాలు జరగాలి

- అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి
- కలెక్టర్ రాజర్షిషా

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనోత్సవం జరుపుకోవాలని అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గణేష్ కమిటీ సభ్యులు, గణేష్ మండపాల నిర్వాహకులు, సంబంధిత అధికారులతో వినాయక నిమజ్జనోత్సవ ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న చర్యల గురించి, కమిటీ సభ్యుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు పలు సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసువచ్చారు. జిల్లాకేంద్రంలోని తిలక్‌నగర్, క్రాంతినగర్, మహాలక్ష్మివాడ, తదితర చోట్ల రోడ్లు సరిగా లేవని, తాత్కాలిక మరమ్మత్తులు చేయించాలని అన్నారు. పలు చోట్ల ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలన్నారు.

బందోబస్తు నడుమ శోభాయాత్ర సాగాలి..

గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, శోభాయాత్ర కొనసాగే మార్గాలలో సీసీ కెమెరా నిఘా ఉండేలా చూడాలని, గతేడాదితో పోలిస్తే ఈసారి అదనంగా వినాయక ప్రతిమలు ప్రతిష్టించడం జరిగిందని అన్నారు. ఇందుకు అనుగుణంగా బందోబస్తు ఏర్పాట్లు ఉండాలని, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని



అన్నారు. భారీ విగ్రహాల నిమజ్జనం కోసం క్రేన్లను అందుబాటులో ఉంచాలని, తగిన లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, గజ ఈత గాళ్లను సిద్ధంగా ఉంచాలని నిమజ్జనోత్సవంలో ఏ చిన్న ప్రమాదానికి కూడా ఆస్కారం లేకుండా ముందు జాగ్రత్త చర్యలన్నీ చేపట్టాలని సూచించారు.

సదుపాయాలు అందుబాటులో ఉంచేందుకు చర్యలు..

ఈ సందర్భంగా వినాయక నిమజ్జన శోభాయాత్రకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నామని, అందుకు సంబంధించి అధికారులను నియమించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రధానంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా, నీటిలో మునిగి గల్లంతు కావడం, రోడ్డు ప్రమాదాలకు గురి కావడం వంటి ఘటనలు ఎక్కువగా జరిగేందుకు ఆస్కారం ఉన్నందున అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పోలీస్, ఫైర్, ఆర్ అండ్ బీ, ట్రాన్స్‌కో, పంచాయతీరాజ్, ఫిషరీస్ తదితర శాఖలన్నీ సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మున్సిపల్ శాఖకు సంబంధించిన ఫోన్ నెంబర్ 9492164153కి కాల్ చేసి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలదేవి, ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్, ఆర్డీఓ వినోద్ కుమార్, తహసీల్దార్, విద్యుత్, మున్సిపల్, ఆర్ అండ్ బీ, అగ్నిమాపక, ఫిషరీస్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు, గణేశ్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదు

- ఆత్మహత్యల నివారణ కమిటీ జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

నేటి యువత, రైతులతో పాటు సమాజంలో అనేక చోట్ల ఆత్మహత్యకు పాల్పడటం సరైన మార్గం కాదని, రైతు ఆత్మహత్యల నివారణ కమిటీ జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న అన్నారు. మంగళవారం మండలంలోని గౌరాపూర్ గ్రామంలో అంతర్జాతీయ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని జరుపుకున్నారు. క్యాండిల్ వెలిగించి వారికి ఘన నివాళుర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో యువత ఉద్యోగం రాలేదనో, పరీక్షలో ర్యాంకులు రాలేదని, రైతులు పంటలు పండక అప్పులు తీర్చలేక ఎక్కువగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నా సంఘటనలు చూస్తున్నామన్నారు. అనేక మంది పని ఒత్తిడి వల్ల ఆత్మహత్యలు చేసుకుంటున్నారని గుర్తు చేశారు. దీనికి మూలం ఆత్మహత్యలకు పాల్పడటం సరికాదన్నారు. దీని నివారణకు మానసిక వైద్యుల సలహా సూచనలు తీసుకోవాలన్నారు. ఎన్ని సమస్యలు ఎదురైనా ఆత్మహత్యలు చేసుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జాదవ్ అశోక్, గ్రామస్తులు సుందర్, అంకుష్, అర్జున్ పాల్గొన్నారు.

లోకేశ్వరం : మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు ప్రిన్సిపాల్ కె.గౌతమ్, అధ్యక్షతన స్టూడెంట్స్ కౌన్సిలర్ చిన్నయ్య ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు చిన్న చిన్న సమస్యలకే బత్తిడికి లోను కావద్దని, ప్రతీ కష్టాన్ని ధీటుగా ఎదుర్కొని, నిలబడితేనే జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోగలరని అన్నారు. మిమ్మల్ని నమ్ముకొని, మీ పైన ఎన్నో ఆశలు పెట్టుకున్న మీ తల్లి తండ్రులకు ధైర్యాన్ని నింపాలన్నారు. బత్తిడికి గురికాకుండా మంచి అలవాట్లు అలవర్చుకొవాలన్నారు. చెడు వ్యసనాలను వదిలించుకొని, ఒక ప్రణాళిక బద్ధంగా జీవితంలో ఒక గమ్యాన్ని ఏర్పర్చుకొని దానికోసం పాటు పడేలా కృషి చేయాలని అన్నారు. అంతేకాని క్షణికావేశంతో ఆత్మహత్యనే పరిష్కారం కాదని ఆ ఆలోచనను దరిదాపుల్లోకి కూడా రానివ్వవద్దని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటేశ్వర్లు, విఠల్, ప్రమీల రాణి, నవీన్, మహేందర్, సాయినాథ్, హరీశ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.



ఇంద్రవెల్లి



లోకేశ్వరం